

హైదరాబాద్‌లో హోంమంత్రి మహమూద్ అలీని, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను కలిసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం | 06 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 13


# వర్షం.. అప్రమత్తం

అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

నష్టాలు జరుగకుండా చూడాలి వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ సూచన



**ఖమ్మం, సెప్టెంబర్ 5(మనం బ్యూరో) :** రాబోయే 48 గంటలు జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు పడే సూచనలు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా వుండి, అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, పరిస్థితులను ఎదుర్కొనేలా చర్యలు చేపట్టాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఆస్థి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం హైదరాబాద్ నుండి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. గత అనుభవాలు దృష్టిలో పెట్టుకొని, ముంపు ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సీఎస్ అన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. పిఆర్, ఆర్ అండ్ బి, ఇర్రిగేషన్ ఇంజనీర్లు సంబంధిత తహసిల్దార్లతో టచ్ లో వుండాలన్నారు. ఇర్రిగేషన్ ఏఇ లకు వారి వారి పరిధిలోని చెరువులు, కుంటలు, నీటి వనరులపై పూర్తి అవగాహన వుండాలన్నారు. వాగులు పొంగిపొర్లి

2లో..



# గిరిజనులకు ఇంటి నెంబర్లు కేటాయించాలి

- కొత్తగూడెం జడ్పి ఛైర్మన్ కోరం కనకయ్య
- మిషన్ భగీరథ సమస్యలను ప్రస్తావించిన సభ్యులు
- అధికారులు సమస్యల పరిష్కారానికి శ్రద్ధ చూపాలి
- తమ వరకూ వస్తే చర్యలు తప్పవు... : ఎంఎల్‌సి తాతా మధు

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 5 (మనం ప్రతినిధి):** గిరిజనులకు ఇంటి నెంబర్లు కేటాయింపుకు చర్యలు చేపట్టాలని జడ్పి ఛైర్మన్ కోరం కనకయ్య తెలిపారు. మంగళవారం జడ్పి కార్యాలయంలో వ్యవసాయ , మిషన్ బగీరథ , జాతీయ ఉపాధిహామి పథకం , బిసి , మైనార్టీ సంక్షేమ శాఖలు , అటవీ , వైద్య , పంచాయతీ శాఖలపై నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచినీటి సరఫరా గ్రామ పంచాయతీలు ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామని, నిర్వహణ బాధ్యతలు ఏజన్సీలకు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు . మిషన్ బగీరథ ఇంజనీరింగ్ అధికారుల సమన్వయ లోపం వల్ల నీటి సరఫరాలో ఇబ్బందులు వస్తున్నాయని సభ్యులు తెలుపగా సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు . ఏజన్సీ ప్రాంతంలో గిరిజనులకు ఇంటి నెంబర్లు కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని డిపిఓను ఆదేశించారు . పోడు పట్టాలు రాలేదని సభ్యులు తెలిపిన వివరాల మేరకు విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు . శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ, సర్వసభ్య సమావేశంలో చర్చించిన అంశాలపై లోతుగా విశ్లేషణ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని , తమ వరకూ వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు . తీసుకున్న చర్యలపై సభ్యులకు నివేదికల ప్రతులను అందచేయాలని పేర్కొన్నారు . ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకం అవుతారు కాబట్టి గ్రామస్థాయిలో సమస్యలు తెలుస్తాయని , ఆ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు . రాష్ట్ర ఏర్పాటు తదుపరి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అర్హులందరికి ఇస్తున్నామని చెప్పారు . ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న పోడు భూములు సాగు చేస్తున్న రైతులకు పోడు పట్టాలు ఇచ్చామని చెప్పారు . పోడు భూములకు పట్టాలు జారీ ప్రక్రియలో అనేక

2లో..



# ప్రజా నాయకుడు.. సండ్ర

అతనో ఎమ్మెల్యే.. ఒక్కసారి కాదు రెండు సార్లు కాదు నాలుగు సార్లు ప్రజాక్షేత్రంలో గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెట్టిన అత్యంత సీనియర్ దళిత ఎమ్మెల్యే. ఆయనే సత్తుపల్లి ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్య. ఆయనకు ప్రదేశంతో సంబంధంలేదు.. సమయంతో అంతకంటే లేదు.. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం..ప్రజాసంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే ఆయన సచివాలయానికెళ్లిన సమయంలో అక్కడికి గ్రామంలోని సమస్యలతో వచ్చిన గ్రామస్తులతో మాట్లాడి ప్రాంగణంలో కూర్చుని వారి సమస్యలను ప్రభుత్వానికి వినతిపత్రంగా తానే స్వయంగా రాస్తున్న ఫోటో ఇప్పుడు వైరల్ అవుతుంది... అందుకే సండ్ర అంటే సింప్లిసిటీకి కేరాఫ్ అడ్రస్... అభివృద్ధికీ పిన్ కోడ్...

**– సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 5(మనం న్యూస్)**

# నవ సమాజ నిర్మాణంలో గురువులది ముఖ్య పాత్ర

**అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్**

**ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**

2లో



ఉత్తమ ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్

# నవ సమాజ నిర్మాణంలో గురువులది ముఖ్య పాత్ర

## అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 5(మనం బ్యూరో) :** నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది ముఖ్యపాత్రని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో వారి కృషి ఎనలేనిదని అదనపు కలెక్టర్ డి.మాధసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం సాయంత్రం నూతన కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు. ఉపాధ్యాయులు మంచి విద్యను అందిస్తూనే విద్యార్థులు నైతిక విలువలు పాటించే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదని అదనపు కలెక్టర్ తెలిపారు. విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలతో ముందుకు సాగాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. దేశంలోని సంస్కృతి సాంప్రదాయాలకు భిన్నంగా పాశ్చాత్య ధోరణి కనిపిస్తుందని చెడుకు దూరంగా సమాజంలో విలువలతో కూడిన జీవనాన్ని అలవర్చుకోవాలని ఆయన సూచించారు. పిల్లల భవిష్యత్తు చాలా ముఖ్యమని వారిలో ఆ నమ్మకానికి కలిగించేలా ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థను ముందుకు సాగేలా కృషి చేయాలని ఆయన తెలిపారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దే క్రమంలో తోటి వారితో మంచిగా మెలిగేలా ఉండాలని దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా చాలా అవసరమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె.శ్రీరామ్, ఎ.డి.వెంకటేశ్వర చారీ, డి.సి.ఈ.బి. కార్యదర్శి నారాయణ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'సాయిస్ఫూర్తి'లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 5(మనం న్యూస్) :** సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ అన్ని బ్రాంచీలు, డిప్లొమా, యంబిఎ విద్యార్థినీ, విద్యార్థులు జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్ )విభాగం వారి సంయుక్తాద్వార్యంలో కళాశాలలో మంగళవారం డాక్టర్ సర్వపల్లి రాధాకృష్ణన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి. శేషారత్నకుమారి మాట్లాడుతూ సర్వేపల్లి చేసిన అమూల్యమైన కృషికి, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్ధసారథిరెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద కు విద్యార్థినీ, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేసారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి , కళాశాల డైరెక్టర్ డాక్టర్ చెన్నుపాటి.విజయకుమార్ , ఈ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని వేడుకలను పురస్కరించుకొని కళాశాల సీనియర్ ఉపాధ్యాయులు అయినటువంటి కళాశాల చీఫ్ కౌన్సిలర్ కోటగిరి.వెంకటజవహర్ , కళాశాల సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి(ఎస్ అండ్ హెచ్)డాక్టర్ షేక్.మీరాసాహెబ్ ను శాలువతో సత్కరించారు. అన్నీ ఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్ ) ప్రోగ్రాం ఆఫీసర్ బలుసుపాటి. సతారాములు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు. కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్‌కు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గౌతమి స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 5 ( మనం న్యూస్) :** తిరుమలాయ పాలెం మండల పరిధిలోని పిండి ప్రోలు గ్రామంలో గౌతమి స్కూల్ నందు మంగళ వారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్లో పనిచేసే టీచర్లను సన్మానించారు. విద్యార్థులు పాటలు పాడి నృత్యాలు చేశారు. విద్యార్థులు గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ వుడుగు అప్పారావు, కరస్పాండెంట్ ఉపేందర్ మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్స్ కు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి ఇంటి వద్ద మంచిగా చదివించాలని వారిని కోరారు. విద్యార్థులు చిన్న వయస్సు నుండే తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల గౌరవం కలిగి క్రమశిక్షణతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ కవిత, నాగమణి, స్రవంతి, నాగేంద్ర, కె స్రవంతి, పి స్రవంతి, ప్రత్యూష, మౌనిక, మధు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భక్త రామదాసు నుండి ప్రత్యేక పైప్ లైన్ ద్వారా సాగునీటి సరఫరా

### సిఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే కందాళ కృతజ్ఞతలు



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 5 (మనం న్యూస్) :** భక్తరామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ నుండి ప్రత్యేక పైప్ లైన్ ద్వారా చివరి ఆయకట్టుకు సాగునీరు అందించడం కోసం 1కోటి 19 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సిఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భక్త రామదాసు పైపు లైన్ నుండి తిరుమలాయపాలెం మండలం లాల్ సింగ్ తండా, రాజారం, పైనంపల్లి, హేల్ తండ గ్రామ రైతులకు సంబంధించిన సుమారు 4,500 ఎకరాల చివరి ఆయకట్టుకు సాగునీరు అందించటం కోసం నిధులు మంజూరైనట్లు తెలిపారు. సుబ్లేడు చెరువుకు నీటిని అందించడానికి ప్రత్యేక పైప్లైన్ మంజూరు చేశారు. ఈ మేరకు ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

# వర్షం...అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

కల్వర్టుల వద్ద ప్రవాహం అధికమై రాకపోకలు జరపకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రమాదానికి ఆస్కారం వుండి, అవసరమున్నచోట రహదారిని మూసివేయాలని, రాకపోకలు జరపకుండా భద్రత ఏర్పాటుచేయాలని ఆయన అన్నారు. ప్రమాదమున్న చెరువుల వద్ద ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవాలన్నారు. వర్షం లో చేపలు పట్టుటకు వెళ్లకుండా చూడాలన్నారు. మున్నేరు ముంపు ప్రాంతాన్ని పర్యవేక్షించాలని, మున్నేరు ప్రవాహాన్ని నిరంతరం గమనిస్తూ ఉండాలని అన్నారు. ప్రభావిత ప్రాంతాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని, అధికారులు ప్రధాన కార్యస్థానంలోనే ఉంటూ, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముంపుకు గురయ్యే ప్రాంతాలు, పీఆర్, ఆర్ అండ్ బి రోడ్లపై, కల్వర్టులపై నీరుప్రవహించే ప్రాంతాల్లో రవాణా నిషేధించి, రాత్రి పగలు సిబ్బందితో నిఘా పెట్టాలన్నారు. రోడ్లపై రవాణా నిషేధించిన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ రోడ్లను సూచిస్తూ, 2 కి.మీ. ముందుగానే సూచికలు ప్రదర్శించాలని, ప్రవాహం కిరువైపుల ట్రాక్టర్లు అడ్డంగా పెట్టి, సిబ్బందిని కాపలా పెట్టాలని ఆయన తెలిపారు. జిల్లాలోని 983 చెరువుల్లో 7 చెరువులు సర్ ప్లస్ ఉన్నట్లు ఆయన అన్నారు. అలుగుల వద్ద చేపలు పట్టకుండా నివారించాలని, ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్ల మూసివేతలై సంబంధిత గ్రామాల్లో టాం టాం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గత అనుభవాలు దృష్టిలో పెట్టుకొని ఏ ఏ చెరువులు, కుంటలు ప్రమాదకరంగా మారతాయో అంచనా వేసుకొని, తదనుగుణంగా నష్ట నివారణగా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఉరుములు, పిడుగులతో ప్రాణ నష్టం జరుగుతున్నట్లు, వీటి నివారణకు దామిని యాప్ పై డౌన్లోడ్ పై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇరిగేషన్ ఎస్ఇ నర్సింగ రావు, డిఎస్ఇ ధన్ కుమార్ రెడ్డి, జెడ్పి సిఇఓ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఇంటి నెంబర్లు కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి)



చిక్కుముడులు దాటుకుంటూ ప్రజా ప్రతినిధులు , జిల్లా యంత్రాంగం సహకారంతో జిల్లాలో పోడు సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపినట్లు చెప్పారు . పోడు రైతులకు రైతుబంధు నిధులు కూడా మంజూరు చేస్తున్నామని చెప్పారు . పోడు భూములను జియో ట్యాగింగ్ చేసి ఎవరి భూములు ఎక్కడ ఉన్నాయో నమోదులు చేసినట్లు చెప్పారు . పోడు భూముల విషయంలో నమోదైన అన్ని కేసులు రద్దు చేస్తున్నట్లు సిఎం ప్రకటించారని ఆయన చెప్పారు . గిరిజనేతర రైతులకు ఎలాంటి హక్కులు ఉన్నాయో పోడు పట్టాలు పంపిణీ ద్వారా గిరిజన బిడ్డలు ఎలాంటి బయాందోళనలకు తావులేకుండా ప్రశాంతంగా వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు . గృహలక్ష్మి , బిసి బంధు , మైనార్టీ బంధు , దళితబంధు పథకాలు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి విడతలుగా వారిగా అందచేస్తామని చెప్పారు . వైద్య రంగంలో గత 5 సంవత్సరాల్లో ఎంతో పురోగతి సాధించినట్లు చెప్పారు . గతంలో ఖమ్మంలో మాత్రమే డయాలసిస్ కేంద్రాలు ఉండేవని , ఇపుడు జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసి డయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు చెప్పారు . రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఒకటే ఉన్న వైద్య కళాశాలలు నేడు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు . కలెక్టర్ నుండి దిగువస్థాయి సిబ్బంది వరకు చేస్తున్న విశిష్ట సేవలు వల్లే రాష్ట్రం ప్రగతిపథంలో పయనిస్తున్నదని చెప్పారు . సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ప్రజా సమస్యలు పరిష్కారంలో ప్రజా ప్రతినిధులు , అధికారులు ప్రజల కోసం పనిచేస్తున్నారని అభినందించారు . రాష్ట్ర అభివృద్ధిలో అందరం కల్సి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు . జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ, పోడు భూములకు పట్టాలు జారి కొరకు వచ్చిన దరఖాస్తులు విచారణ చేస్తామని చెప్పారు . సర్వే జరిగి పట్టాలు రాని వివరాలను జిల్లాస్థాయి కమిటీలో ఆమోదించారా ? తిరస్కరించారా? అన్న అంశాలను పరిశీలన చేస్తామని చెప్పారు . పోడు పట్టాలు జారీలో అటవీ గెజిట్లను పరిశీలన చేస్తామన్నారు . ఉపాధిహామి పథకం పనులకు రాని వ్యక్తులకు నిధులు చెల్లింపులు జరిగాయని , సభ్యులు తెలుపగా, ఆ వివరాలను లిఖితపూర్వకంగా అందచేస్తే విచారణ నిర్వహించిన తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు . ఆళ్లపల్లి మండలం కస్తూరిభా గాంధీ పాఠశాలలకు ప్రహరి మంజూరు చేయాలని కోరగా ప్రహరి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు . చంద్రుగొండ మండలంలో మిషన్ బగీరథ మంచినీటి సమస్య తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు . మంచినీటి ట్యాపులు పీకేస్తున్నారని , అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని , అలాంటి ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిపివేతకు పంచాయతీ ద్వారా తీర్మానాలు చేయాలని చెప్పారు . ఈ సమావేశంలో గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ దిండిగల రాజేందర్ , జడ్పి వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావు , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు , జడ్పి సిఈఓ విద్యాలత , జడ్పిటిసిలు , యంపిపిలు , కో ఆప్షన్ సభ్యులు , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# సిఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ చిత్రపటానికి క్షీరాభిషేకం

**ఖమ్మం, సెప్టెంబర్ 5(మనం న్యూస్):** మున్నేరు వరద ఉధృతి శాశ్వత పరిష్కారం చూపించిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి మేరకు ఖమ్మం మున్నేరు కు ఇరు వైపులా ఆర్‌సిసి వాల్ నిర్మాణ కోసం సిఎం కేసీఆర్ రూ.690 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా ఖమ్మం త్రీ టౌన్ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాల్వొడ్డు మున్నేరు బ్రిడ్జి వద్ద సీఎం కేసీఆర్, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మున్నేరు ఘటనను స్వయంగా చూసి చలించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజ్ఞప్తి మేరకు మున్నేరు కు ఇరు వైపులా ఆర్.సి.సి వాల్ నిర్మాణ కోసం ప్రభుత్వం రూ.690 కోట్ల రూపాయిల నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల చేయటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. దీనితో పాటు త్రీ టౌన్ ను అద్భుతంగా అభివృద్ధి చేసి రూ.180 కోట్లతో మున్నేరు పై కేబుల్ బ్రిడ్జి ను మంజూరు చేయడం ఖమ్మం కే అభివృద్ధి ఐకాన్ గా నిలువనుందని ఆనందం వ్యక్తం చేశారు. ఒకప్పుడు త్రీ టౌన్ ను వెనుక బడిన ప్రాంతంగా చూసేవారు అని, నేడు త్రీ టౌన్ విలువైన ప్రాంతంగా మార్చి వన్నె తెచ్చిన మంత్రి పువ్వాడ కు ధన్యవాదాలు తెలిపారు. 75ఏళ్లుగా ఇక్కడ సమస్యను ఇప్పటి వరకు ఏ నాయకుడు పట్టించుకున్న పాపానపోలేదని కానీ మా కష్టాలు చూసిన మంత్రి పువ్వాడ స్పందించినందుకు వారికి మా జీవితాంతం రుణపడి ఉంటామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాటేటి అరుణ, పసుమర్తి రాంమోహన్, మాజీ కార్పొరేటర్ లు తోట రామారావు, మాటేటి నాగేశ్వరరావు, పాలడుగు పాపారావు, నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, రుద్రాగాని ఉపేందర్, తోట వీరభద్రం, మాటేటి కిరణ్, జాని, మల్లేశం, యాదగిరి, సైదులు, త్రీ టౌన్ ప్రాంత స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నార



# ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఒక ఉత్సవంలా జరపాలి

**..రెండు తెలుగు రాష్ట్రాల రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్ డా. బుసిరెడ్డి శంకర్ రెడ్డి**

**భద్రాచలం, సెప్టెంబర్ 5( మనం న్యూస్):** డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్ల మాదిరిగా ఉపాధ్యాయులది ఒక వృత్తి కాదని, శూన్యంలో నుంచి అనంతన్నే చూసే ఒక బృహత్తర శక్తి ఉపాధ్యాయులకే ఉందని, అందుకే ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఒక ఉత్సవంగా జరుపుకోవాలని డా. శంకర్ రెడ్డి ఉద్ఘాటించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్ సైడ్ క్లబ్ వారు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఒక సమాజాన్ని తరగతి గది నుంచి తయారు చేయ గల మని, అందుకే 'ఫాలో ఫెయిర్' అనే ఉపాధ్యాయుడు ఉపాధ్యాయుడుని ఒక సాంస్కృతిక కార్యకర్త అంటారని పేర్కొన్నారని చెప్పారు. రాబోయే సమాజానికి ఒక కొత్త సంస్కృతిని అందించే వ్యక్తి ఉపాధ్యాయుడని,సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుడు ఒక కళాకారుడని, తరగతి గదిలో మార్పును బోధనతో తీసుకురావాలంటే అందుకు ప్రధాన సాధకుడని అన్నారు. అనంతరం భద్రాచలం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. భద్రయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఎస్. నరేందర్ రెడ్డి, డి. వీరన్న , వి. కామేశ్వరరావు, ఎస్. శ్యాం ప్రసాద్, డా. ఎన్. హిమజలను రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ శంకర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు గంజి సంపత్, మంగళగిరి హనుమంతరావు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# 'శ్రీ కృష్ణ ప్రసాద్'లో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 5(మనం న్యూస్) :** విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని కెపియం స్కూల్ చైర్ పర్సన్ హృదయ మీనాన్ అన్నారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ అవరణలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని స్కూల్ చైర్ పర్సన్ హృదయ మీనాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ...విద్యార్థులకుపాఠ్యాంశాలను బోధించడమే కాకుండా జీవితంలో ఎదురయ్యే పరీక్షలను ఎదుర్కొనేలా సిద్ధం చేస్తారని, మన బలాలు, బలహీనతలను కనుగొనడంలో సహాయం చేస్తారన్నారు. అందుకే గురువుల సేవలను గౌరవించుకునేలా ఏటా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా సెప్టెంబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు. గురువు ప్రతి ఒక్కరి జీవితంలో అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి విజ్ఞానమనే వెలుగులు పూయిస్తారని, ద్యార్థుల నైపుణ్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి విజయానికి సరైన మార్గాన్ని చూపిస్తారన్నారు. అలాంటి గురువుని జీవితాంతం గుర్తు పెట్టుకోవడం, వారికి కృతజ్ఞతలు చెప్పడం మన కర్తవ్యమని అన్నారు. ప్రతి విద్యార్థికి పాఠశాల అనేది ఒక కుటుంబమని, గురువుల తల్లిదండ్రులతో సమానంగా భావించి ఆదర్శనీయులైన గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఆర్ ఐ కామరాజు, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలను మలిచేదీ ఉపాధ్యాయుడే

**..సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయుడు ... ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 5 (మనంన్యూస్):** భారతీయ తాత్విక దృక్పథానికి ప్రపంచ దేశాలకు అందించిన గొప్ప వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణ అని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పేర్కొన్నారు. బూర్గంపహాడ్ మండల ఒ.ఎమ్.పి బంజర్ గ్రామ పంచాయితీ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుంచి భారత ప్రథమ పౌరుడి స్థాయికి ఎదిగిన అరుదైన ఘనత సర్వేపల్లి సొంతమన్నారు. రాష్ట్రపతి కంటే తత్వ వేత్తగానే ఆయన ప్రపంచానికి ఎక్కువ పరిచయమయ్యారు అన్నారు. సర్వేపల్లి బాటలోని విద్యారంగాన్ని వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టడమే కాకుండా పెనుమార్పులు చేపట్టిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల పేద బిడ్డలకు కార్పొరేట్ విద్య అందాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ నెలకొల్పిన గురుకులాలు అద్భుత ఫలితాలు సాధిస్తూ దేశానికే రోల్ మోడల్ గా నిల్చాయన్నారు. సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయుడు అని కొనియాడారు. విద్యావంతుల తయారీలో వారి పాత్ర ఎనలేనిది అని కీర్తించారు.

# షరతులు లేకుండా గృహ లక్ష్మీ పథకం అమలు చేయాలి

**...కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ భీముడు నాయక్**



**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 05 ( మనం న్యూస్) :** షరతులు లేకుండా గృహలక్ష్మి పథకాన్ని అన్ని వర్గాల పేద ప్రజలకు కేటాయించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బానోత్ భీముడు నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ మధు కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా భీముడు నాయక్ మాట్లాడుతూ... అన్ని వర్గాల పేద ప్రజలకు ఇల్లు కట్టుకోవడం కలగానే మిగిలిపోతుందని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకాన్ని ఏజెన్సీ ప్రాంతంలో అన్ని వర్గాల పేద ప్రజలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ముద్రగడ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ భీమి రెడ్డి రామి రెడ్డి, బండి అప్పిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకన్న, చిట్టిమోదుల లక్ష్మీనారాయణ, లకావత్ రాంబాబు, రామకృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ పాల్స్ పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం



**భద్రాచలం, సెప్టెంబర్ 5( మనం న్యూస్):** సెయింట్ పాల్స్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .పాఠశాల కరస్పాండెంట్,ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ కె అబ్రహం, డాక్టర్ కే రాధా మంజరి పాఠశాలకు మొదటి గురువులైన రెవరెండ్ డాక్టర్ బిషప్ కటాక్షమ్మ , రెవరెండ్ డాక్టర్ పాల్ రాజ్ కు తమ వందనాలు తెలియజేసి వారి ఆశీర్వాదాలు ఎల్లప్పుడు పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ కే.అబ్రహం,డాక్టర్ కే రాధా మంజరి పాఠశాల అసెంబ్లీలో పాల్గొని ఉపాధ్యాయులుగా ఈరోజు బోధించిన విద్యార్థులకు భారత తొలి ఉప రాష్ట్రపతి, ఆదర్శవంతమైన ఉపాధ్యాయులు అయినటువంటి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శవంతమైన గొప్పతనాన్ని, ఉపాధ్యాయ వృత్తి ఒక అత్యున్నతమైన వృత్తి అని విద్య బోధించడం ద్వారా సమాజానికి హితం జరుగుతుందని తెలియజేసి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

# పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలి

**పోషణ్ మాసం వారోత్సవాలు ప్రారంభం**



**అళ్ళపల్లి, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** మండల పరిధిలోని మర్కోడ్ గ్రామపంచాయతీ సుందరేపు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ్ మసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ కే విజయ కుమారి మాట్లాడుతూ తల్లులకు పోషక విలువలు ఉన్న పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు ,వివిధ పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు అందుబాటులో ఉన్నాయని వాటిని తప్పనిసరిగా తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని అన్నారు, ఈ పోషణ మోసం ఈనెల 1వ తారీఖు నుండి 30వ తారీఖు వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.విరన్న, అంగన్వాడి ఉపాధ్యాయులు కే జయశ్రీ, పి విజయ, వి పద్మ, టి శిరీష, కే జయ చిత్ర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే వనమాని కలిసిన ఎన్.హెచ్.యం ఉద్యోగులు

**పాల్వంచ, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్లుని హెల్త్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఆల్ కేడర్ ఉద్యోగస్తులు తమ సమస్యలపై మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తులు ఎమ్మెల్యేకు తమ గోడును వెల్లబుచ్చుకున్నారు. గత 20 ఏళ్లుగా కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులుగా స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్, పి.హెచ్.యం లు, అకౌంటెంట్ కామ్ డి.ఈ.ఓ లు, పి.హెచ్.సి డి.ఈ.ఓ లు మరియు కంటిన్జెంట్ వర్కర్స్ తదితర ఉద్యోగులు రెగ్యులరైజేషన్ కాకుండా అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నామని, ప్రస్తుతం పెరుగుతున్న ధరలు, నిత్యావసర వస్తువులు పెరిగి నేపథ్యంలో 10 వేల రూపాయల నుంచి కేవలం 25 వేల రూపాయలు వివిధ క్యాడర్లో వేతనాలు ఇస్తున్నందున బ్రతకటం కష్టతరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీలు, పీజీలు చేసి, వృత్తి విద్యా కోర్సులు నేర్చుకొని పర్మినెంట్ ఉద్యోగులుగా ఉండాల్సినటువంటి మేము అనేక ఏళ్లుగా కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేయటం వల్ల వయసు మీద పడి కుటుంబాన్ని బతికించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు గారితో, ముఖ్యమంత్రి కేసీఆర్ గారితో మాట్లాడి రాష్ట్రంలో ఉన్నటువంటి కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసే విధంగా, సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా ప్రభుత్వ భద్రతతో గూడిన ఉద్యోగ అవకాశాలను కల్పించాలని, ఏ.ఐ.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి నారాటి ప్రసాద్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గారికి



తెలియజేయడం జరిగింది. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సీఎం కేసీఆర్ కు మంత్రి హరీష్ రావుకు సమస్యలను తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, శారద, సింధు, ద్వారకానాథ్, వీరన్న, సుశీల,పార్వతి, రాధిక, మేరీ, రాములమ్మ, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సలెంట్ విద్యాసంస్థల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా సి ఐ బాలాజీ వరప్రసాద్

**మణుగూరు, సెప్టెంబర్ 5 (మనం న్యూస్) :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎక్సలెంట్ స్టార్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్, ఏరియా సి ఐ బాలాజీ వరప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. అలాగే పాఠశాల చైర్ పర్సన్ యాసఫ్ షెరేస్ , కరస్పాండెంట్ ఖాదర్ సార్ , డైరెక్టర్ యాకుబ్ షరీఫ్ పాల్గొన్నాడు. సి ఐ బాలాజి వరప్రసాద్ మాట్లాడుతూ..ఉపాధ్యాయులు అన్న వారు లేపోతే సమాజ మనుగా లేదని, తన ఉపాధ్యాయుల కృషివలనే తాను ఈ స్థాయిలో ఉన్నానని, వారి పాఠశాల రోజులను గుర్తుచేసుకున్నారు. అలాగే సెలిఫోన్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని సందేశమిచ్చారు. యూసఫ్ షరీఫ్ గారు మాట్లాడుతూ. పాఠశాలను నా ఉపాధ్యాయుల కృషివలనే నేను గత 38 సంవత్స – రాలుగా పాఠశాలను నిజనం వంతంగా పాఠశాలలను విజను ఎంతంగా నడుపగలుగుతున్నాని, వారు కృషి మరువరానిది అని ఉపాధ్యాయులను కొనియాడారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యా– – యునిలు నృత్యాలతో, పాటలతో, స్కిట్ తో పిల్లలను అలరించారు. పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులను సన్మానించి, బహుమతుల ను అందించారు. అంతేకాకుండా లక్కీడీప్ ద్వారా




కొంతమంది ఉపాధ్యాయులకు ప్రత్యేక బహుమతులను అందించారు. విద్యార్థుల నృత్యాల, కేరింతలతో కార్యక్రమం ఆనంద కొలహాల నడుమ జరిపారు.

# 'డయల్ యువర్ ఎస్పీ' ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకున్న జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 05 (మనం ప్రతినిధి):** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా జిల్లా ప్రజల సమస్యలు, ఫిర్యాదులను మంగళవారం స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 17 మంది బాధితులు తమ సమస్యలు, ఫిర్యాదులను తెలుపుకోవడానికి ఎస్పీని సంప్రదించారు. ఇందులో భూ తగాదాలకు సంబంధించి 04, వ్యక్తిగత విషయాలకు సంబంధించి 09, సాధారణ సమస్యలు 03, చీటింగ్ కేసులకు సంభందించి 01 ఫిర్యాదు ద్వారా సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా తమ సమస్యలను తెలుపుకోలేని వారు నేరుగా ఎస్పీ కార్యాలయానికి వచ్చి తమ ఫిర్యాదు ద్వారా సమస్యను తెలుపుకోవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వ్యక్తులపై కఠిన




చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

### ..20 చెక్కులకు గాను 20 లక్షల రూపాయలు పంపిణీ

**అశ్వాపురం, సెప్టెంబర్ 5 (మనం న్యూస్) :** అశ్వాపురం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, 20 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన 20 లక్షల రూపాయల విలువగల చెక్కులను ప్రభుత్వ విప్ ,పినపాక శాసనసభ్యులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ,పథకం నేటి వరకు 13 లక్షల మందికి కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రభుత్వం ఇచ్చింద అన్నారు.అభివృద్ధి సంక్షేమం విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ది పెద్ద




మనసు అని అనేక పథకాలు రూపకల్పన చేసి రాష్ట్రాన్ని ప్రగతివైపు పరుగులు పెడుతోందని అన్నారు.

# జ్యోతి హై స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**భద్రాచలం, సెప్టెంబర్ 5( మనం న్యూస్):** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పట్టణంలోని జ్యోతి హై స్కూల్లో ఘనంగా నిర్వహించారు.ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి జ్యోతి హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సమాజాన్ని నిర్మించేది ఉపాధ్యాయులు అని అటువంటి ఉపాధ్యాయులపై గౌరవం ప్రేమలతో కలిగి ఉండాలని కోరారు.తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విద్యతో జీవితాన్ని ఇస్తారని అభిప్రాయపడ్డారు. మంగళవారం రోజు మొత్తం విద్యార్థుల చేత టీచింగ్ క్లాసులు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీల్ ,వెంకట్, నరేష్,సురేష్ రాజశేఖర్,సుబ్బారావు, సురేష్ ఉపాధ్యాయురాలు ప్రమీల, విజయ, ఉష ,నాగవేణి, సులోచన, శ్యామల, రాజ్యలక్ష్మి, లక్ష్మి, సునీత సారిక పాఠశాలసిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెంచిన, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

### ..తహసిల్దార్ కు సమ్మె నోటీసు అందజేత




**పాల్వంచ,సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** మధ్యాహ్న భోజన కార్మికుల పెంచిన వేతనాలు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20వ తారీకు నుండి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మధ్యాహ్నం కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. వంట కార్మికుల బిల్లులు ప్రతి నెల 5వ తారీఖు లోపు చెల్లించాలని, కేరళ ప్రభుత్వం రోజుకు 600 చొప్పున చెల్లిస్తున్నట్టుగా తెలంగాణ ప్రభుత్వం కూడా చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కోడిగుడ్లు, గ్యాస్, ఇతర నిత్యావసర వస్తువులు ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, 9, 10 తరగతి తరగతులకు విద్యార్థులకు మెస్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన కార్మికుల సర్క్యులర్ నెంబర్ 8/2023 ను వెంటనే అమలు చేసి పెంచిన బకాయిలు చెల్లించాలని. నిత్యవసర వస్తువులను ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వరాదని తదితర డిమాండ్ల సాధన కోసం ముందస్తుగా సమ్మె నోటీసు ఇస్తున్నట్టు తలిపారు. ప్రభుత్వం 18వ తేదీ వరకు స్పందించకుంటే 20వ తేదీ నుండి వంట బంద్ చేసి సమ్మె చేయబోతున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ యూనిట్ అధ్యక్షురాలు పి మంగమ్మ, కార్యదర్శి వై ప్రభావతి, వంట కార్మికులు రమాదేవి, లక్ష్మి, కృష్ణవేణి, పద్మ, సమ్మక్క, ఫరీదా, నజీమ్, ఏఐటీయూసీ నాయకులు జకరయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు...

# అభివృద్ధి ప్రధాన లక్ష్యం

...గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం
...1కోటి 40 లక్షల రూపాయలతో సిసి రోడ్లు ప్రారంభం
... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు విస్తృతంగా పర్యటించారు. పినపాక పట్టి నగర్, మోరంపల్లి బంజర, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీలలో సుమారు 1కోటి 40 లక్షల రూపాయలతో నిర్మించిన 28 సీసీ రోడ్లను ప్రారంభించారు, మండల పర్యటనకు వచ్చిన రేగా కాంతారావు కి ప్రజాప్రతినిధులు నాయకులు ఘనంగా శాలువాలతో పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నారని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరుతున్నాయని అన్నారు. గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పల్లె ప్రగతితో గ్రామాలు పచ్చదనంగా మారాయి అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అమలలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది అన్నారు. గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసి అధిక నిధులు కేటాయిస్తుందని ఆయన అన్నారు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యమని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుంది అన్నారు. ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న పినపాక నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతాలలో సైతం అభివృద్ధి ఉరుకులు వేస్తూ పరుగులు పెడుతుంది అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు గడపగడపకు నాయకులు వెళ్లి తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని సీఎం కేసీఆర్ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.



### కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం నందు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 40 మంది లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన 40 లక్షల రూపాయల విలువగల చెక్కులను ఎంఎల్ఏ రేగా కాంతారావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల ప్రజాప్రతినిధులు, అధికారులు పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ సూచించినా తీరు మారని టియస్ యండిసి, మైనింగ్ శాఖలు

... ఇంటర్ స్టేట్ ఇసుక అక్రమ రవాణా పై అధికారుల నిర్లక్ష్య ధోరణి
.. నిద్రావస్థలో టీఎస్ యండి సి, మైనింగ్ ,రవాణా శాఖ

**భద్రాచలం, సెప్టెంబర్ 5( మనం న్యూస్ ):** సహజ వనరులను దోచుకునే వాళ్లకు దోచుకున్నంత స్వేచ్ఛను కల్పిస్తున్నారు. టీఎస్ఎండిసి, మైనింగ్ , రవాణా శాఖ అధికారులు. వివరాల్లోకెళ్తే భద్రాచలం సరిహద్దు ప్రాంతంలోని గూండాల గ్రామ సమీపంలోని ఒక ఇసుక ర్యాంపును అనుమతులు లేకుండానే కొందరు ఇసుక ర్యాంపుని ప్రారంభించారు. భద్రాచలం సరిహద్దు ప్రాంతం నుంచి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఇసుక తరలిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టి ఎస్ ఎం డి సి అధికారులు ఇంటర్ స్టేట్ పర్మిట్ అనుమతి లేకున్నా, అనుమతులు ఇస్తున్నారు. మూడు ప్రాంతాల్లో మూడు విధాలుగా అధికారులు గుత్తేదారులు సహకారం అందించుకుంటూ సహజ వనరులను గుత్తేదారితో కలిసి అధికారులు దోచుకుంటున్నారు అనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్ర సరిహద్దుల పేరుతో సహజ వనరులను దోచుకుంటూ ప్రభుత్వాలకు రావలసిన ఆదాయాన్ని అందరూ కలసి దోచుకుంటున్నారు. అంతేకాదు ఇసుక ర్యాంపులో 15 వేలు అనధికారికంగా చెల్లిస్తే లారీకి 35 టన్నుల ఇసుకను తీసుకొని తరలిస్తున్నారు.

**జిల్లా ఎస్పీ వినీత్ టియండిసి,మైనింగ్ ఎండికి సూచించిన ఫలితం శూన్యం...**

జులై 17 తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ వినీత్ టియండిసి,మైనింగ్ ఎండికి .సి నెం: /ఎస్పీ - క్యాంప్ /భద్రాద్రి కొత్తగూడెం2023న మెమోరాండం అందించారు. ఆ మెమోరాండంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎట్టపాక మండలం గుండాలం నుండి భద్రాచలం పట్టణం మీదగా, ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలోని ఇబ్రహీంపేట,వేలేరుపాడు మండలంలోని రుద్రమకోట నుండి అశ్వారావుపేట మీదగా ప్రాంతాల నుంచి ఇంటర్ స్టేట్ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా అవుతుందని దీనిని అరికట్టాలని, సాక్షాత్తు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ వినీత్ టియండిసి, మైనింగ్ చైర్మన్, ఎండికి తెలియజేసిన కూడా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని భద్రాచలం ప్రజలు, ప్రజా సంఘాలు విమర్శలు చేస్తున్నారు.



**తెలంగాణ టీఎస్ ఎం డి సి పాత్ర ఏమిటి....?**


ఇత రాష్ట్రాల నుంచి వచ్చే సహజ వనరులు వాహనాలను తనిఖీ చేసి అనుమతులు ఇవ్వాల్సి ఉండగా అలాంటి చర్యలు ఏమి చేయకుండానే లారీ డ్రైవర్ నుంచి 7000 రూపాయలు మమ్మూళ్ళ తీసుకొని తెలంగాణ సరిహద్దుల్లోకి అనుమతులు ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. భద్రాచలం వద్ద జిల్లా కలెక్టర్ ఆదేశాలలో టిఎస్ఎండిసి అధికారులు చెక్పోస్ట్ ఏర్పాటు చేశారు. ఇక్కడ కూడా అవినీతి రాజ్యమేలుతుంది తెలంగాణ టియం డి సి అధికారులకు తెలిసినా కూడా చర్యలు తీసుకోవడం లేదు. ఎవరికి అందాల్సిన మమ్ముళ్లు వారికి అందటం వల్ల ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.

**రవాణా శాఖ అధికారులు స్పందించాలి...**

అధిక ఇసుక లోడుతో వెళ్తున్న లారీలపై నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. అంతో కొంతో స్పందించే శాఖ ఏదైనా ఉందంటే రవాణా శాఖ అని అభిప్రాయం ప్రజల్లో ఉంది. ఆ పేరును కొనసాగించాలంటే కార్యాలయం ముందే అధిక లోడ్ అనుమతులు తనిఖీ చేసి చర్యలు తీసుకుంటే ఆ శాఖకు ప్రజల నుంచి ప్రశంసలు అందుతాయి. లేదంటే మిగతా శాఖలతో పాటు ఆ శాఖ పట్ల ప్రజల్లో వ్యతిరేకత భావం వ్యక్తం అవుతుంది.

## గీతాంజలి స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**దమ్మపేట, సెప్టెంబర్ 5(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ మేడిది వెంకటరత్నం చిన్ననాటి గురువులైన ప్రతివాద భయంకర శంకర రామానుజం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటరత్నం మాట్లాడుతూ చిన్ననాటి గురువుగారైన గురువులను సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వైస్ ఎంపీపీ ద్వారా మల్లికార్జున రావును శాలువాతో సత్కరించారు. అనంతరం వైస్ ఎంపీపీ దార మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు అత్యం వెంకటేశ్వరరావు ప్రెస్ క్లబ్ దమ్మపేట అధ్యక్షులు సి కె నాగార్జున యువ నాయకులు గోపి శాస్త్రి పానుగంటి లక్ష్మణ్ గౌడ్ నాయుడు బాబురావు మేడిది రామకృష్ణ గట్ల సర్వేశ్వరరావు మేడిది రామకృష్ణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు



విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన ఎంపీపీ



**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 05(మనం న్యూస్ ):** అశ్వారావుపేట గ్రామంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవానం గురుపూజోత్సవం సందర్భంగా అశ్వారావుపేట మండలం లోని 40 మంది ప్రధానోపాధ్యాయులను,అలాగే ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ లు,4 గురుకులాల ప్రధానోపాధ్యాయులు, అశ్వారావుపేట లోని ప్రైవేటు పాఠశాలలు,కళాశాలల ప్రధానోపాధ్యాయుల ను ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఇటీవల ఆగస్ట్ 15 న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డును అందుకున్న ఆర్డిడి ఈ శ్రీనివాస్ని అంగన్వాడీ టీచర్ సుజాత నీ సన్మనించారు. మండలంలోని ఏ పాఠశలలోనైన సరే ఎవరికి ఏ ఇబ్బందీ వచ్చినా తెలపాలని, తన దృష్టికి వస్తే తక్షణమే స్పందిస్తానని ఎంపిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు మండల పార్టి అధ్యక్షులు బండి పుల్లారావు,వైస్ ఎంపీపీ చిట్టురి.ఫణీంద్ర,మండల నాయకులు మందపాటి మోహన్ రెడ్డి, ఎంపిడిఒ శ్రీనివాస రావు,తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎం పి ఓ సీత రామరాజు, ఎం ఈ ఓ కృష్ణయ్య, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యావరపు.సంపూర్ణ, కొణిజర్ల ఉమా మహేశ్వర రావు,ప్రభాకర చార్యులు,ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర సరిహద్దు అధికారుల సమావేశం



**భద్రాచలం, సెప్టెంబర్ 5 (మనం న్యూస్ ):** జిల్లా ఎస్పీ డా.వినీత్.జి. సూచనల మేరకు భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో భద్రాచలం ఏఎస్పీ కార్యాలయం నందు మంగళవారం నాడు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, చత్తీస్గడ్ రాష్ట్రాల పోలీసు అధికారులు,మూడు రాష్ట్రాల సిఆర్పిఎఫ్ 141,151, 81, 212 బెటాలియన్ల అధికారులతో అంతర్ రాష్ట్ర సరిహద్దు సమావేశాన్ని నిర్వహించారు. మావోయిస్టుల కదలికలపై నిఘా ఉంచి సంబంధిత సమాచారాన్ని వెంటనే పరస్పర సమన్వయంతో అధికారులు తీసుకునే చర్యల ద్వారా మావోయిస్టులను కట్టడి చేయడం సులభతరం అవుతుందని ఈ సందర్భంగా ఏఎస్పీ తెలియజేసారు.రానున్న సార్వత్రిక ఎన్నికలలో తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు చర్చించారు.ఈ సమావేశంలో ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్,మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు,ఛత్తీస్గడ్ డిఎస్పీలు శంకర్రావు,శేఖర్ మడవి సిఆర్పిఎఫ్ కమాండెంట్ అయోధ్య సిన్హా,ప్రీతి,అజయ్ ప్రతాప్ సింగ్,పీయూష్ తివారి లు,పామేడు సిఐ ప్రదీప్,మారాయి గూడెం సీఐ రాజేంద్ర దివాన్,ఊసూర్ సిఐ వినోద్ ఎక్క,ఎలిమిడి సీఐ ప్రధాన్,ఎటపాక సిఐ గజేంద్ర కుమార్,ఎస్సు పార్థసారథి, భద్రాచలం సబ్ డివిజన్ పోలీస్ సిఐలు రాజగోపాల్,రమేష్, నాగరాజు రెడ్డి,ఎస్సులు మధు ప్రసాద్,కేశవరావు,గణేష్,పి వి యన్ రావు, విజయలక్ష్మిలు పాల్గొన్నారు .

# బిఆర్ఎస్‌లో చేరికలు

...స్వాగతించిన ఎమ్మెల్యే హరిప్రియ నాయక్
..కామేపల్లి మండలంలో కాంగ్రెస్‌కు భారీ షాక్

**ఇల్లందు, సెప్టెంబర్ 05 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ పర్యటనలో భాగంగా 2వ‘ రోజు మంగళవారం కామేపల్లి మండలంలో ఎంఎల్ఏ హరిప్రియ నాయక్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా రుక్కి తండా గ్రామ పంచాయతీ రాయిగూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో 25 కుటుంబాలు చేరాయి. గులాబి కండువా కప్పి పార్టీలోకి ఎంఎల్ఏ ఆహ్వానించిన అనంతరం మాట్లాడుతూ గులాబీ కుటుంబంలోకి వచ్చాక ప్రతీ నాయకుడికి, కార్యకర్తకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు ఉబ్బనీ రాములు, ఇజ్రాయిల్, రాయికంటి రాఘవులు, కోట పెద్దరాజు, చిన్న రాజు, చిట్టి బాబు, ఎజ్ బాబురావు, సత్యనారాయణ, కోట బాబురావు, కోట మోహన్ రావు, చేకుట్ల సతీష్, నాగేల్లి భారతమ్మ, తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లాకావత్



బీమా, స్థానిక ఎంపీటీసీ బోడె పూడి అనురాధ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, ఎంపీపీ బానోత్ సునీత,కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి, ఉప సర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు, రైతుబంధు గ్రామ అధ్యక్షులు ఎలమద్ది అప్పారావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చెల్ల హరి, నాయకులు జరుపుల బాల, దొడ్ల మల్లేష్, దండగల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు......

# ఘనంగా పోషణ మాసం



**దమ్మపేట, సెప్టెంబర్ 5(మనం న్యూస్)** : మండలంలోని మల్కారం సెక్టార్ లో భాగంగా పెద్ద గొల్లగూడెం గ్రామపంచాయతీ చిన్నగొల్లగూడెంలో, రాసూరు పల్లి పంచాయతీలో అంగన్వాడి సెంటర్లో పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రం లో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీదేవి హాజరై ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరైన గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ,కిషోరా బాలికలకు, పోషకాహారం ఆవశ్యకతను గురించి వివరించారు. మనకు అందుబాటులో ఉన్న అన్నిరకాల ఆకుకూరలు ,కాలానుగుణంగా లభించే పండ్లు కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి అని ఆమె వివరించారు. ఈ కార్యక్రమం ,అంగన్వాడీ టీచర్స్ నాగలక్ష్మి, రాధ, జానకి, నాగమణి, రమాదేవి, నాగలక్ష్మి, స్రవంతి, కృష్ణవేణి, అజితా పద్మ, గర్భవతులు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరిహారం వద్దు.... ప్యాకేజీ ఇవ్వండి

– గ్రామసభలో ఆర్డీఓకు రైతుల విన్నపం – సజావుగా పులుసుబొంత ప్రాజెక్టు అభ్యంతరాల గ్రామసభ

**కరకగూడెం, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** పులుసుబొంత ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న భూనిర్వాసిత రైతులకు పరిహారం కాకుండ ప్యాకేజీ వచ్చేలా చూడాలని పలువురు రైతులు విన్నవించుకున్నారు. మంగళవారం భద్రాచలం సబ్డివిజన్ ఆర్డీఓ మంగీలాల్ అధ్యక్షతన మండలంలోని సమత్మాతే. మోతె. సమత్ భట్టుపల్లి, భట్టుపల్లి గ్రామాల్లో ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించిన అభ్యంతరముల కోసం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు భూములు కోల్పోతున్న రైతుల వివరాలను చదివి వినిపించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ... పారదర్శకంగా నిర్వాసిత రైతుల వివరాలను నమోదు చేసామని భూములు కోల్పోయి పేర్లు నమోదు కాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా తగిన ఆధారలతో తహసీల్దార్ వినతిపత్రం ఇవ్వాలని ఆ తర్వాత సర్వే చేయించి పేర్లను తిరిగి నమోదు చే ం ఖ స్తా వ ు ని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రాజెక్టు నిర్మాణం. ఆవశ్యకత తదితర అంశాలను ఇరిగేషన్ శాఖ ఏఈ సక్రు రైతులకు వివరించి సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా పలువురు రైతులు భూములు కోల్పోతున్న తమ పేర్లు నమోదు కాలేదని ఆర్డీఓ దృష్టికి తీసుకురాగా వారి వివరాలను సేకరించి తక్షణమే సర్వే చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.



కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, డీప్యూటీ తహసీల్దార్ సంధ్య. జెడ్పీటీసీ కొమరం కాంతారావు, సర్పంచులు విజయ్ కుమార్. ఊకే రామనాథం, ఆర్ఐలు షేక్ హుస్సేన్, రాజు, ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ సింగరయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 05 (మనం న్యూస్):** వాకింగ్ చేస్తున్న వృద్ధుడిని గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. అశ్వారావుపేట పట్టణంలోని కాలింగుల బజారుకు చెందిన చల్లా సాంబశివరావు (55) మంగళవారం తెల్లవారుజామున ఐదు గంటలకు వాకింగ్ చేసుకునేందుకు ఖమ్మం రోడ్ లోని నారంవారిగూడెం సమీపానికి వచ్చాడు. అక్కడ గుర్తుతెలియని వాహనం ఢీకొనటంతో సాంబశివరావు అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి కుమార్తె దుర్గా ఫిర్యాదు మేరకు బాడీని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

## 17 న సింగరేణి మోటార్ మెకానిక్ ట్రెయిని క్యాటగిరి–1 పరీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 05 (మనం ప్రతినిధి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎక్సటర్నల్ నోటిఫికేషన్ నంబర్ 05/2017 ద్వారా ప్రకటించబడిన మోటార్ మెకానిక్ ట్రెయిని, క్యాటగిరి–1 ఉద్యోగాలకు గాను ధరఖాస్తుచేసుకున్న అర్హులైన అభ్యర్థులకు ఈ నెల 17 న మధ్యాహ్నం 02 గంటల నుండి 03.30 గంటల వరకు సింగరేణి మహిళా డిగ్రీ పి.జి కళాశాల, కొత్తగూడెంలో వ్రాత పరీక్ష నిర్వహించనున్నట్లు జిఎం పర్సనల్ వెల్ఫేర్ ఆర్.సి బసవయ్య తెలిపారు. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. ఎస్సిసిఎల్.కాం/కెరీర్స్ రిక్రూట్మెంట్ హాల్ టికెట్ నుండి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులను నమ్మి ఎవరు మోసపోవద్దని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు విధిగా తమ హాల్ టికెట్ , ఆధార్ కార్డు తో పాటు ఓటర్ ఐడి కార్డు లేదా డ్రైవింగ్ లైసెన్స్ వంటి ప్రభుత్వంచే జారి చేయబడిన ఏదైనా ఒక గుర్తింపు కార్డును తీసుకొని రావాలని, హాల్ టికెట్ లోని సూచనలను పాటించాలని కోరారు.

# వనమాను కలిసిన ఎన్.హెచ్.యం ఉద్యోగులు

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 05 (మనం ప్రతినిధి):** కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును హెల్త్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఆల్ కేడర్ ఉద్యోగస్తులు మంగళవారం కలిసి తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తులు ఎమ్మెల్యేకు తమ గోడును వెల్లబుచ్చుకున్నారు. 20 ఏళ్లుగా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులుగా స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్, పి.హెచ్.యం లు, అకౌంటెంట్ కామ్ డి.ఈ.ఓ లు, పి.హెచ్.సి డి.ఈ.ఓ లు, కంటినిజెంట్ వర్కర్స్ తదితర ఉద్యోగులు రెగ్యులరైజేషన్ కాకుండా అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నామని, ప్రస్తుతం పెరుగుతున్న ధరలు, నిత్యావసర వస్తువులు పెరిగి నేపథ్యంలో 10 వేల రూపాయల నుంచి కేవలం 25 వేల రూపాయలు వివిధ క్యాడర్లో వేతనాలు ఇస్తున్నందున బ్రతకటం కష్టతరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుతో, ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి రాష్ట్రంలో



ఉన్నటువంటి కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసే విధంగా, సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా ప్రభుత్వ భద్రతతో గూడిన ఉద్యోగ అవకాశాలను కల్పించాలని, ఏ.ఐ.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకి తెలియజేసారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సీఎం కేసీఆర్ కు మంత్రి హరీష్ రావుకు సమస్యలను తెలియజేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, శారద, సింధు, ద్వారకానాథ్, వీరన్న, సుశీల,పార్వతి, రాధిక, మేరీ, రాములమ్మ, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొమురయ్య సేవలు చరస్మరణీయం

**– వర్కర్స్ యూనియన్ కేంద్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీతారామయ్య, రాజ్ కుమార్**

**– ఘనంగా కొమరయ్య 27వ వర్ధంతి**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 05 (మనంప్రతినిధి):** సింగరేణి కార్మికవర్గానికి కొమురయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని, నేడు కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక



కొమురయ్య పోరాటం, త్యాగం ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కే రాజ్ కుమార్ అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి, యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు మనుబోతుల కొమురయ్య 27వ వర్ధంతిని ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం, రుద్రంపూర్ ఏరియాలోని కొమురయ్య విగ్రహాలకు తొలుత యూనియన్, పార్టీ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడారు. సింగరేణిలో ఎనిమిది గంటల పనివిధానాన్ని సాధించిన ఘనత కొమురయ్యదేనన్నారు. వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరగబోయే పోరాటాలు, ఉద్యమాల్లో కార్మికులు పాల్గొని సింగరేణి సంస్థను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు దమ్మాలపాటి శేషయ్య, జి.వీరవమి, వి. మల్లికార్జున్, ఎస్ వి రమణమూర్తి, ఎస్ సుధాకర్, జె గట్టయ్య, వాసిరెడ్డి మురళి, కిష్టాఫర్, వై శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### – సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఏన్కూరు, సెప్టెంబర్ 5(మనం న్యూస్):** ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశం మండల కార్యాలయంలో బానోత్ బాలాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రధానంగా వంటగ్యాస్ ధర ఆకాశాన్నంటించి ప్రజల నడ్డి విరిచారన్నారు. గత నెలలో రూ.200 తగ్గించి ప్రజలను పండగ చేసుకోండి అన్నవిధంగా వ్యవహరించడం సరైనది కాదని, గత ఎన్నికల కంటే ముందు వంట గ్యాస్ ధర రూ.600 ఉందని, దానిని రెట్టింపు చేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ఉచిత పథకాలు పెట్టి ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇస్తానని చెప్పి ఎక్కడా సరిగ్గా ఇచ్చింది లేదని విమర్శించారు. గృహలక్ష్మి పేరుతో ప్రజలను గ్రామంలో ముంచుతున్నారని, మీ సేవలు చుట్టూ తిప్పుతున్నారని, దళితులను దళితబంధు పేరుతో పూర్తిగా మోసం చేశారని, ఈ పథకం బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే ఉపయోగపడుతుంది తప్ప దళితులకు ఉపయోగపడటం లేదన్నారు. ఈ నెల 10 నుండి 17వ తారీకు వరకు తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాలను అన్ని మండలాల్లో నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు భూక్య వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, ఏర్పుల రాములు పాల్గొన్నారు.



# బావి భారత పౌరుల భవిష్యత్ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులు

### సింగరేణి ఎయిడెడ్ పాఠశాల కరస్పాండెంట్ జీవి మోహన్ రావు

**ఇల్లందు, సెప్టెంబర్ 05 (మనం న్యూస్)ః** ఇల్లందు సింగరేణి ఎయిడెడ్ పాఠశాలలో సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని సింగరేణి యాజమాన్యం జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ జి.వి మోహన్ రావు పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావి భారత పౌరుల బంగారు భవిష్యత్తు కు మార్గనిర్దేశకులు జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికులు ఉపాధ్యాయులని, విద్యార్థులు ఉపాధ్యాయుల్ని ఆదర్శంగా తీసుకోని నైతికతతో కూడిన విలువలను కలిగి ఉండాలని కోరారు. గురువు జాతీయ నిర్మాణకర్త అని, కర్తవ్య నిర్వహణలో ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు తిప్పర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, సుధాకర్, మేరి ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనారు.



# సమ్మెకు సై అంటున్న అంగన్వాడీ టీచర్లు

### ..11 నుండి అంగన్వాడి కేంద్రాలు బంద్

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 5 (మనం న్యూస్)ః** అంగన్వాడి సమస్యలు 11 వ తారీకు లోపు పరిష్కరించకుంటే అంగన్వాడి టీచర్లు, ఆయాలు సమ్మెలోకి వెళుతున్నారని సిఐటియు జిల్లా నాయకులు వశపంగు వీరన్న తెలిపారు. మంగళవారము తిరుమలాయపాలెం తహశీల్దార్‌కు సిఐటియు ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు సమ్మె నోటీసు అందచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సలవాది పద్మ మద్దినేని గీత మంజుల బి సారిక జె శ్వేత రమ సుహాసిని రమాదేవి పుష్ప



# కార్మిక పక్షపాతి, నిరంతర పోరాట యోధుడు కొమరయ్య..

### .. వర్ధంతి సభలో ఘనంగా నివాళులు అర్పించిన నాయకులు

**ఇల్లందు, సెప్టెంబర్ 05 (మనం న్యూస్)ః** ఇల్లందు పాత బస్టాండ్ సెంటర్లో గల మనుబోతుల కొమరయ్య విగ్రహం వద్ద మంగళవారం ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ ఆద్వర్యంలో 27 వ వర్ధంతి సభను నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్. డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ కొమరయ్య సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరని, తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటంలో గేరిల్లా పోరులో పాల్గొన్నారని తెలిపారు. నిరంతరం కార్మిక పక్షాణ అనేక పోరాట లు నిర్మించి హక్కులు సాదించిన ఘనుడు కొమరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సహయ కార్యదర్శులు , నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్,క్లరక్ల్ స్టాఫ్ ముస్తఫా,టిజేఎస్ జిల్లా ఉపాద్యక్షులు గుగులోత్ కృష్ణ,సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు బందం నాగయ్య, ఉడుత ఐలయ్య,షంశుద్దిన్ , ఫిట్ కార్యదర్శులు మంచాల వేంకటేశ్వర్లు,సంజీవ చారి,, నునే శ్రీనివాస్, ,జంగపల్లి మోజెస్ , బొల్లేద్దుల శ్రీనివాస్ దాట్ల వేంకటేశ్వర్లు, హుస్సేన్, తిరుమల రావు, షబ్బీర్,తిరుపతి, వేంగళ రవి,, బొల్లి కొమరయ్య, బైరవేని సదానందం,వడ్ల శ్రీనివాస్ ,బొప్పిశెట్టి సత్యనారాయణ, సర్వర్ ,భాస్కర్, లక్ష్మి నారాయణ, వలి,కార్మికులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



### ఎస్‌టి సంఘాల ఐక్యవేదిక సమావేశంలో కరపత్రాలు ఆవిష్కరణ



**ఇల్లందు, సెప్టెంబర్ 05 (మనం న్యూస్)ః** ఇల్లందు నియోజకవర్గం మిట్టపల్లి గ్రామ పంచాయతీ కేంద్రం లో మంగళవారం ఎస్ టి సంఘాల ఐక్య వేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కులపోరాటసమితి(తుడుందెబ్బ) జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షులు వట్టం, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ 17 సెప్టెంబర్ హైతా ఫంక్షన్ హాల్ ,పాత బస్టాండ్,ఇల్లందు లో జరిగే శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని కోరారు. రాజ్యాంగం లోని 5వ షెడ్యూల్ ఏరియాలోని జీవో 3 ద్వారా వందశాతం రిజర్వేషన్ అమలు చేయాలని, ఎస్ టి రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 7.5% నుండి 14% పెంచాలని, ఎస్ టి 10% రిజర్వేషన్ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని, ఎస్ టి ఆదివాసులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని, ఎస్టి జాబితాలో 11 బిసి కులాలను చేర్చాలని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బరాష్ట్ర కార్యదర్శి వట్టం కన్నయ్య,రాష్ట్ర ప్రచార కార్యదర్శి పూనెం బాలకృష్ణ, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు పంతుల్య నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేశవ్ నాయక్,తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పూనెం శ్రీను,జిల్లా కార్యదర్శి దుగ్గరపు వీరభద్రం, హథీరాం నాయక్, ఆశోక్, నాగేంద్ర, రవి, నాగరాజు,తదితరులుపాల్గొన్నారు.

### సింగరేణి కార్మికుల 11వ వేతన బకాయిలు ఒకే దఫా చెల్లించాలి

#### ...డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య డిమాండ్



**టేకులపల్లి, సెప్టెంబర్ 5 (మనం న్యూస్)ః** ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరిస్ వర్కర్స్ యునీయన్ ఆధ్వర్యంలో మంగళవారం కొయగూడెం ఓసిపీ నందు ఉదయం షిఫ్ట్ లో ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల పదకొండొవ వేతనాన్ని ఒకే ధఫాలో చెల్లించాలని కోరారు. ఈ నెల 6న బుధవారం ఇల్లందు జీఎం కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టనున్నామని సింగరేణి కార్మికుల పదకొండొవ వేతన 23 నేలల బకాయిలు ఓకే దఫా చెల్లించాలని కోరారు. సింగరేణి కి 2022-2023 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో 35 శాతం వాటాను వేంటనే చెల్లించాలన్నారు. అలవెన్సులపై ఆదాయపు పన్ను కోలిండియా మాదిరిగా యాజమాన్యం చెల్లించాలని డిమాండ్ల పరిష్కరం కొసం జీఎంకి వినతిపత్రం అందజేనున్నామని తెలిపారు. ఈ ఫిట్ సమావేశంలో బ్రాంచి సహయ కార్యదర్శులు కొంగర వేంకటేశ్వర్లు, గడదాసు నాగేశ్వరరావు, టిజేఎస్ జిల్లా ఉపాద్యక్షులు గుగులోత్ కృష్ణ, సిపిఐ టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోత్ రాంచందర్, ఫిట్ సహయ కార్యదర్శి షేక్ సర్వర్,క్లరక్ల స్టాఫ్ నాయకులు ఎల్లబొయిన రంజిత్ ,జివి శ్రీనివాస్, సామల శ్రీనివాస్, రామకృష్ణ చారి, ఇబ్రహీం, షబ్బీర్,వేంకటనర్సయ్య, వెంగళ రవి, ఐలయ్య, రాందాస్, మైఖేల్, ఇస్మాయిల్, కనకరాజు, ప్రభుదాస్, ఖాదర్,ఐతా శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన



**కారేపల్లి, సెప్టెంబర్5 (మనం న్యూస్)** : వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ మంగళవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. వర్షం సైతం లెక్కచేయకుండా మండలంలో రాముల నాయక్ పర్యటన కొనసాగింది. మండల పరిధిలోని పాత కమలాపురం, కొత్త కమలాపురం గ్రామాల్లో సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం హరితహారం లో భాగంగా మొక్కను నాటారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైరా నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. పాతకమలాపురంలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి ప్రభుత్వం అందిస్తున్న పోషకాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలో శకుంతల, మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, వైస్ చైర్మన్ ధారవత్ మంగిలాల్, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాస్, చాగంటి కోటయ్య, మండేపూడి కోటి, నల్లపాటి శ్రీను, వడ్డే శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, ముప్పారావు వెంకయ్య, చాగంటి హనుమంతరావు, భాస్కర్, ఎంపీటీసీ పాండ్య నాయక్, సర్పంచ్ లు గుగులోత్ పద్మ, వట్టం ఉమా రాణి, బాణోత్ కుమార్, మాలోత్ కిషోర్, కో ఆప్షన్ సభ్యులు ఎండి హనీఫ్, సొసైటీ డైరెక్టర్ లు మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, మైనార్టీ అధ్యక్షుడు షేక్ గౌస్ పాషా, యువజన నాయకులు భూక్య రాంకిషోర్, ఎర్రబెల్లి రఘు, బాణోత్ కోటి, గుగులోత్ హారు, బాణోత్ వీరన్న చక్రం, సాదిఖాన చైర్మన్ షేక్ షఫీ, అంగోత్ మత్రు, కల్తీ అరుణ్ కుమార్, ఉద్యమ నాయకుడు జూపల్లి రాము, తిప్పారపు నాగేంద్ర బాబు, తొగరు శ్రీను, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెం.3ను పునరుద్ధించాలి

– ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్

**ఏన్కూరు, సెప్టెంబర్ 5(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న అనేక ఉద్యోగ నోటిఫికేషన్ లను ఏజెన్సీ ప్రాంతంలో పూర్తిస్థాయిలో నిరుద్యోగ ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, దీనికోసం గతంలో ఉన్న జీవో నెంబర్ 3 ను పునరుద్ధించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల కృష్ణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కమిటీ అత్యవసర సమావేశాన్ని ఏన్కూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యావత్ ఆదివాసి సమాజం, నిరుద్యోగ యువత ఐకమత్యంతో ఉద్యమించి ఏజెన్సీ ప్రాంతంలోని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పూర్తిస్థాయిలో పొందే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, అందుకు ప్రతి ఒక్కరు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమైక్య రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీల్లో నిరుద్యోగత పోగొట్టడానికి ఐటీడీఏల ద్వారా ప్రత్యేక డిఎస్సి ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించే వారని, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రత్యేక డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టకపోగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి ఉద్యోగాలను మొత్తం గిరిజనేతరులకు కట్టబెట్టాలని చూస్తుందని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని ఉద్యోగాలు ఆదివాసీలకు దక్కేల చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి తప్పక బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇర్పా, సురేష్, బొర్రా నాగేశ్వరరావు, మందేరల ప్రతాప్, పూనెం నరసింహారావు, పరిషక నాగేష్, బండ నాగ ప్రసాద్, పూనెం సందీప్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# సేవాసమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**మధిర, సెప్టెంబర్ 5(మనం న్యూస్)**: సెప్టెంబర్ 5 తేదీన సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు మరియు గురు పూజోత్సవం పురస్కరించుకొని మదిర సేవా సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ వేడుకలు మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు అధ్యక్షతన ముఖ్య అతిథులు పెద్దలు ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహారావు దాచేపల్లి ముత్యాలు ఆధ్వర్యంలో కోలా పద్మావతి ,మేడేపల్లి శ్రీనివాస్, లింగంపల్లి అప్పారావు, మర్శకట్ల చిన్న వెంకటరావు లనుశాలువా స్వీట్స్ తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మధిర సేవా సమితి సేవలు అభినందినీమని, సేవా కార్యక్రమం పట్ల నిబద్ధతో సేవలందిస్తున్న కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మదిర సేవా సమితి సభ్యులు కోమటిడి శ్రీనివాసరావు, వందనపు శ్రీనివాసరావు, యర్రా లక్ష్మణ్, షేక్ జహంగీర్, కోమటి సుధాకర్, చలవాది కృష్ణమూర్తి (ఆర్టిసి రిటైర్డ్ ఎంప్లాయ్), దొడ్డా శ్రీనివాసరావు, దూపుకుంట్ల లక్ష్మీనారాయణ తదితరులు



# విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ



**కూసుమంచి,సెప్టెంబర్ 5(మనం న్యూస్)** : మండలంలోని రాజుపేట, జీళ్ళచెర్వు, చేగొమ్మ, ముత్యాలగూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాలను ,అంగన్వాడీ కేంద్రలను సందర్శించి విద్యార్థిని, విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కోసం కందాళ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ప్లేట్-గ్లాస్ అందచేశారు. రాజుపేటలో బైరిశెట్టి ముత్తయ్య .జీళ్ళచెర్వు ఐతగాని సైదులు, కత్తి కొరివి వీ ం ి య ి ా ్య , గ ో ి ఎ శివ,రమణయ్య,సైదులు,ఈశ్వరమ్మ,రాములమ్మ,కన్నయ్య చిత్ర పటాలకు పూలువేసి,వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ 9 కుటుంబాల సభ్యులకు 10,000/- రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాజుపేట మాజీ సర్పంచ్ కందాల సురేందర్ రెడ్డి .మండల ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్. జడ్పిటిసి ఇంటూర్ బేబీ శేఖర్, కూసుమంచి కల్లూరు గూడ సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు ,బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు చాట్ల పరుశురాం, డిసిసిబి డైరెక్టర్ , ఇంటూరి శేఖర్ ,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ,ఆశిఫాశ ,జలచెరువు ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న రాములు



**కారేపల్లి, సెప్టెంబర్5 (మనం న్యూస్)** ;జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా మండల పరిధిలోని నానునగర్ తండా పాఠశాలలో పనిచేస్తున్న కేలోతు రాములు మంగళవారం భద్రాచలం ఐటీడీఏ అధికారి ప్రతిక్ జైన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా నాలుగోసారి ఎంపిక కావడం పట్ల రాములు నాయక్ ను పలువురు అభినందిస్తున్నారు. రాబోయే కాలంలో సైతం ఇదేవిధంగా తన సేవలు విద్యార్థులకు అందించి మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## సమస్యలు పరిష్కరించాలని ఆశ కార్యకర్తల వినతి



**కారేపల్లి, సెప్టెంబర్5 (మనం న్యూస్):** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కారేపల్లి లోని మండల వైద్యాధికారి సురేష్ కు ఆశా కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు నరేంద్ర మాట్లాడుతూ ఏళ్ల తరబడి వెట్టి చాకిరీ చేయించుకుంటూ నిర్ణీత వేతనాలు ఇవ్వకపోవడంతో ఆశాలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు తమ న్యాయమైన డిమాండ్లను తీర్చకపోతే ఉద్యమానికి సైతం వెనకాడేది లేదన్నారు ఈ కార్యక్రమంలో సరోజ, రాజేశ్వరి, అచ్చమ్మ, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు టికెట్ కేటాయించాలి

### కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీకి రాయల వినతి



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 5(మనం న్యూస్):** హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో సోమవారం ఢిల్లీ నుంచి వచ్చిన, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్‌కు కాంగ్రెస్ పాలేరు టికెట్ కేటాయించాలని టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు దరఖాస్తును అందచేశారు. కాంగ్రెస్ పార్టీ తో గల అనుబంధం, తాను పార్టీ కోసం చేసిన కార్యక్రమాలను వివరించి, తన బయో డేటాను వివరించారు.

## ఆశా వర్కర్లకు పారితోషికాలను 18 వేలు ఇవ్వాలి



**తిరుమలా యపాలెం, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు వెట్టిచాకిరికి గురవుతున్నారని సిఐటియు జిల్లా నాయకులు వశపంగు వీరన్న అన్నారు. గిరిజన ప్రాంతంలో 32 సంవత్సరాల నుండి మైదాన ప్రాంతంలో 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని వీరికి నెలకు 18 వేలకు పైగా వేతనాన్ని ఇవ్వాలని కోరారు. ఒకవైపు పని భారం పెరిగి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ఆశలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు నాగలక్ష్మి నాగేంద్ర లత లక్ష్మి సరిత అరుణ సత్యవతి సైదమ్మ పిహెచ్సి లో ఉన్న ఆశ వర్కర్లు అందరూ పాల్గొన్నారు

# ప్రతిఫలం ఆశించని ఏకైక వ్యక్తి ఉపాధ్యాయుడు

## ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 5(మనం న్యూస్) :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా స్థానిక ఖమ్మం రూరల్ మండలంలో గల ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినులు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే గురుతర బాధ్యత నిర్వర్తించారు. ఉపాధ్యాయులుగా మారి తోటివారికి తమదైనశైలిలో పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు అనంతరం కళాశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఉత్తమంగా పాఠాలు బోధించిన విద్యార్థినులకు బహుమతులను బహూకరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రాసిన 'అచార్యన్ అబియాంతిష్ 'పుస్తకాన్ని కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గొప్ప పండితుడు, భారతరత్న, తొలి ఉప రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజునే టీచర్స్ డేగా భారతీయులందరూ జరుపుకుంటున్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో విజ్ఞానపు వెలుగులను ప్రకాశింపజేసి, వారికి బతుకుబాట నేర్పేవారు పాఠాలు నేర్పేవారే గురువులు. అటువంటి గురువులకు ఉన్నతమైన స్థానాన్ని కల్పించటం మన విధి అని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఉపాధ్యాయులలో అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే, వారు ఏ విద్యార్థిని మరొకరి కంటే తక్కువ అనుకోరని, వారు ప్రతి విద్యార్థి జీవితంలో విజయం సాధించి విజయాల మెట్లు ఎక్కాలని కోరుకుంటారని తెలిపారు. విద్యార్థుల్లో కాంతిని ప్రవేశపెట్టి వారిని అత్యున్నత శిఖరాన నిలబెట్టే మహోన్నత బాధ్యత గురువుదని శ్లాఘించారు.. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల తర్వాతే గురువు స్థానం. మన మొదటి ఉపాధ్యాయులు మనకు మాట్లాడటం నేర్పించే తల్లిదండ్రులు, కానీ మనం పాఠశాల, కళాశాల లేదా ఏదైనా విద్యా సంస్థకు వెళ్ళినప్పుడు, జీవితాన్ని ఎలా జీవించాలో నేర్చుకుంటాము, ఈ పాఠాలు గౌరవనీయమైన ఉపాధ్యాయులు మాత్రమే బోధిస్తారు, పాఠశాలలు, కళాశాలలు తరచుగా సెమినార్లు, వర్క్‌షాపులు, ఇంటరాక్టివ్ సెషన్లను తమ ఉపాధ్యాయులు లేదా ప్రొఫెసర్ల బోధనా నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తాయి. ఈ కార్యక్రమాలు ఉపాధ్యాయుల పాత్రను కీర్తించడమే కాకుండా వృత్తిపరమైన అభివృద్ధికి అవకాశాలను కూడా అందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులకు నిర్వహించిన ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచినవి ఉపాధ్యాయులకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, కల్చరల్ ఇన్చార్జ్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 5(మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామ శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో బుధవారం గురు పూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యా సంస్థల అధినేత, ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థి చదువును కష్టపడి ఇష్టంగా చదవాలని, తద్వారా భవిష్యత్తులో కొత్త కొత్త ఇన్నోవేషన్ ని తమ మేధస్సు ద్వారా సాధించాలన్నారు. అంతేకాకుండా యువత మొబైల్ ఫోన్ లోనే పరిమితం కాకుండా కళాశాలలో ఉండే గ్రంథాలయంలో యూనివర్సిటీ వారు సూచించిన టెక్నికల్ బుక్స్, రిఫరెన్స్ బుక్స్ చదవటం ద్వారా మరియు ప్రతి పుస్తకంలో ఉండే ప్రాబ్లమ్స్ ని ఐడెంటిఫికేషన్ చేసుకొని దాని ద్వారా కాన్సెప్ట్ లర్నింగ్ ని అవగాహన చేసుకోవాలని ప్రతి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్లేసెమెంట్ ఆఫీసర్ ఎంబీఏ హెచ్ఒడి లాలూ, డిప్లమా కోఆర్డినేటర్ ప్రభాకర్, బీటెక్ కోఆర్డినేటర్ రమేష్, లైబ్రేరియన్ గౌసియా, కళాశాల సిబ్బంది ప్రసన్న, సందీప్, వెంకట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్ర మైనది

## ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి
## ఘనంగా టీచర్స్ డే




**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5(మనం న్యూస్) :** అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని నేలకొండపల్లి మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఆలేటి పరంజ్యోతి అన్నారు. మంగళవారం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని టీచర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పరంజ్యోతి మాటాడుతూ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన సర్వేపల్లి దేశ తొలి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న మన కళాశాలలో మంచి నిపుణులైన, అనుభవమున్న అధ్యాపకులు ఉన్నారని, పక్కా భవన నిర్మాణ పనులు సైతం తుది దశకు చేరుకున్నాయన్నారు. అన్ని హంగులు, సౌకర్యాలు కలిగిన మోడల్ డిగ్రీ కళాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధ్యాపకులకు పూల మొక్కలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం అధికారిణి బి. కవిత, కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ ఆర్.కోటమ్మ, వైస్ ప్రిన్సిపాల్ ఎన్ మాధవరావు, అధ్యాపకులు జానకి, రామారావు, సి.హెచ్ శ్రీనివాస్, డాక్టర్ బి నాగేశ్వరరావు, మాధవి, అనిత, డాక్టర్. ఆర్. వెంకట్రాజంవాణీ, అప్పారావు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలేరు అభ్యర్థిత్వం కోసం మద్ది శ్రీనివాసరెడ్డి వినతి



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** హైదరాబాద్‌లోని గాంధీ భవన్ లో ఢిల్లీ నుంచి వచ్చిన, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్‌ను టిపిసిసి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాసరెడ్డి కలిశారు. పాలేరు టికెట్ కేటాయించాలంటూ తన దరఖాస్తును అందచేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీతో తనకున్న అనుబంధాన్ని, పార్టీ కోసం చేసిన కార్యక్రమాలను వివరించారు.

# ఐఐటీ విద్యార్థికి ఎస్ఐ బాసట




**కారేపల్లి, సెప్టెంబర్5 (మనం న్యూస్) :** ఐఐటీలో సీటు సాధించి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థికి కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావు బాసటగా నిలిచారు. మండల పరిధిలోని ఉసిరికాయల పల్లి కి చెందిన ఆటోడ్రైవర్ మాలోత్ కరణ్ సింగ్ కుమారుడు మారుతీ సిద్ది వినాయక గుజరాత్ లొని గాంది నగర్ ఐ ఐ టి నందు మెకానికల్ విభాగములో అడ్మిషన్ పొందాడు. తండ్రి ఆటో నడుపుతు కుటుంబాన్ని పోషిస్తుండటంతో ఆర్థిక పరిస్తితి బాగులేక హాస్టల్ ఖర్చులకు సైతం ఇబ్బంది పడుతుండటంతో కారేపల్లి పోలిసుల దృష్టికి తీసుకురావడముతో కారేపల్లి ఎస్ ఐ పుష్పాల రామారావు స్పందించి తన మిత్రుడు ఐన రాజు (యు .ఎస్ .ఎ )సహకారముతో మంగళవారం కారేపల్లి పోలీస్ స్టేషన్లో సిద్ధి వినాయక కుటుంబసభ్యులకు ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఎస్సై దాతృత్వానికి విద్యార్థి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో ఎ ఎస్ ఐ నాగ రాజ కుమారి, సిబ్బంది వెంకన్న, సీతరాములు, కౌరమ్మ, హోమ్ గార్డ్ శంకర్ పాల్గోన్నారు.

# సమస్యలకు నిలయం సమీకృత గిరిజన బాలికల హాస్టల్

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించని వార్డెన్
## గిరిజన విద్యార్థినీల సంక్షేమాన్ని వదిలేసిన హాస్టల్ సిబ్బంది



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సమీకృత గిరిజన బాలికల హాస్టల్‌లో మోనూ పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థులకు మెనూ ప్రకారం రావలసిన గుడ్లు, అరటి, కొబ్బరి నూనె సరైన కూరగాయలతో భోజనం పెట్టట్లేదని విద్యార్థినుల తల్లి తండ్రులు హాస్టల్ వార్డెన్ ని అడగక మర్యాద లేకుండా మాట్లాడుతూ మాట దాటవేయడంతో డీ. డీ కి చరవాణి ద్వారా అందవేశారు. డిడి స్పందించి వెల్ఫేర్ జిల్లా అధికారి తిరుమలరావు ని పంపించారు. పదవ తరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం బడి లోనే భోజనం అందించే విధంగా ప్రిన్సిపాల్ లేక రాయటం జరిగింది. విద్యార్థులకు ప్రభుత్వ అందిస్తున్న అన్ని సౌకర్యాలను ఉంచాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్టల్ విద్యార్థులు హైస్కూల్లో భోజనం చేస్తున్న మెనూ ప్రకారం అందిస్తున్నామని హాస్టల్ వార్డెన్ తప్పుడు హాస్టల్ ఖర్చు నివేదికలు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వెంటనే వార్డెన్ పై తగు చర్యలు తీసుకోవాలని వివిధ విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో భారతీయ సర్వ సమాజ్ మహాసంగ్ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బానోతు రవి నాయక్ ఖమ్మం జిల్లా కెవిపిఎస్ కార్యదర్శి ప్రసాద్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బాణోత్ రవి విద్యార్థుల తల్లిదండ్రులు, పవన్, కృష్ణ, లాలూ రామన్న, భవసింగ్, రమేష్,^సుశిలా, మధు తదితరులు పాల్గొన్నారు.

# 'ఆర్జేసి'లో ఘనంగా గురుపూజోత్సవం



**ఖమ్మం, సెప్టెంబర్ 5(మనం న్యూస్):** నగరంలో ని ఆర్జేసి డిగ్రీ కళాశాల లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే అధ్యాపకులు గా మారి పాఠాలు బోధించారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సమాజానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి వెంకట రెడ్డి తో పాటు పలువురు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్, ప్రిన్సిపాల్ టి. గోపలక్రిష్ణ, ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

**ఖమ్మం, సెప్టెంబర్ 5(మనం న్యూస్) :** ఖమ్మం వి.డి.వోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో మంగళవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకొన్నారు. పలువురు చిన్నారులు ఉపాధ్యాయులుగా పాఠాలు భోధించారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి ఎంత బాధ్యతగలదో తద్వారా వారు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ నీలిమ, ఆర్.వి.నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు తదితరులు డా.సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని తెలిపారు. గొప్పతత్వ వేత్తగా పేరుపొంది భారత ప్రధమ పౌరుడిగా బాధ్యతలు పొందిన శ్రీ సర్వేపల్లి మనదేశంలోనే కాదు ప్రపంచదేశాలలో కూడా తన ప్రతిభను చాటి, భారతదేశం గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేశాడని, అన్నింటికంటే ఆయన ఒక మంచి ఉపాధ్యాయుడని గుర్తుచేశారు. డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ ఆదికాలం నుండి ఆధునిక కాలం వరకు ఉపాధ్యాయుని పట్ల గౌరవం పెరుగుతూనే ఉందనీ, గురుతర బాధ్యతగా ప్రతి ఉపాధ్యాయుడు తమ బాధ్యతను నిస్వార్ధంగా నిర్వర్తించాలనీ, ప్రతీ విద్యార్థి తమ జీవితానికి మార్గదర్శకుడైన తమ గురువును మరువరాదని, గురువు పట్ల ఎంతో భక్తి శ్రద్దలతో మెలగాలని ఈ సందర్భంగా చిన్నారులకు సందేశమిచ్చారు. డైరెక్టర్ శ్రీ శ్రీధర్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించడమే కాదు ఏది మంచి మార్గం, ఏది చెడు వంటి విషయాలను చెప్పి సమాజంలో మంచి వ్యక్తులుగా మార్చడానికి ప్రయత్నిస్తారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ

## శీనగర్ రెజొనెన్స్‌లో గురుపూజోత్సవం

స్థానిక రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ప్రముఖ తత్వవేత్త, ద్వితీయ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సెప్టెంబర్ 5 అయిన టీచర్స్‌డేని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ప్రతి విద్యార్థి తమ జీవితానికి మార్గదర్శకుడైన తమ గురువును మరువరాదని, గురువు పట్ల ఎంతో భక్తి శ్రద్దలతో మెలగాలని చిన్నారులకు సందేశమిచ్చారు. స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారికి బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యం.ప్రసన్నరావు, ఉపాధ్యాయులు ఉపాధ్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వజ్ఞ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**ఖమ్మం, సెప్టెంబర్ 5(మనం న్యూస్) :** ఖమ్మంలోని వీడియోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా మంగళవారం జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆర్వి నాగేంద్రకుమార్ సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అజ్ఞానమనే చీకటిలో ఉన్న వారిని విజ్ఞానమనే మార్గంలోకి నడిపించే ఏకైక వ్యక్తి ఉపాధ్యాయుడు మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థికి తొలిగురువు ఉపాధ్యాయుడే..

### శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్

### ఘనంగా శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో గురుపూజోత్సవ సంబరాలు

**ఖమ్మం, సెప్టెంబర్ 5(మనం న్యూస్) :** సెప్టంబరు 5న గురుపూజోత్సవం సందర్భంగా స్థానిక మమత ఆసుపత్రి రోడ్‌లోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ముఖ్య అతిధిగా హాజరయి ఆయన మాట్లాడుతూ విద్యార్థిని నిరంతరం కంటికి రెప్పలా కాపాడుకుంటూ కేవలం ఒక్క చదువులోనే కాకుండా అన్ని రంగాలలో తీర్చిదిద్దేలా ఉపాధ్యాయుడు చేస్తున్న కృషి శ్లాఘనీయమన్నారు. ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తూ భారత దేశానికి రాష్ట్రపతి పదవిని చేపట్టిన ఘనుడు సర్వేపల్లి రాధాక్రిష్ణన్ అని కొనియాడారు. విద్యార్థులు గురువుల పట్ల భక్తి, శ్రద్ద అంకితభావం కలిగి ఉండాలని ఆయన సూచించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య గారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు దేశనికి వెన్నుముక అని, విద్యార్థులందరు వారి అడుగుజాడలో నడవలని కోరారు.



విద్యార్థులు, ఉపాధ్యాయులను పూలు, పండ్లతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోధించడం చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డి.జి.యం. చేతన్ మాధూర్, ఆర్.ఐ. జయప్రకాశ్, పాఠశాల ప్రిన్సిపాల్స్ టిఎల్ఎన్.శర్మ, రాజ్‌కుమార్ జోషి, ఏడుకోండలు, వైస్‌ప్రిన్సిపాల్స్ రామాకృష్ణరెడ్డి, సురేష్, డీన్స్, కె.వి.ఆర్, రాజశేఖర రెడ్డి, నవీన్, రామారావు, లక్ష్మీనరసింహ,నరేష్, ప్రైమరీ ఇన్‌చార్జ్ హిమబిందు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలపై ఆరెగూడెంలో సిపిఐ(ఎం) నిరసన

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5(మనం న్యూస్) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం మండలంలోని ఆరెగూడెం గ్రామంలో సిపిఐ(ఎం) గ్రామ శాఖ



ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు అధిక ధరలకు హద్దే లేదు- ఏలే వాడికి బుద్దే లేదు, సామాన్యులపై ధరల భారాన్ని తగ్గించాలంటూ నినదించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) కోరట్లగూడెం జోన్ కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ సామాన్య మధ్యతరగతి ప్రజల సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. పేదలపై ధరల భారాన్ని మోపి తద్వారా వచ్చిన సొమ్మును కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. పెంచిన వంట గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరల భారంతో పేదలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు వారి మధ్య మతం పేరుతో కులం పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారన్నారు. ఓట్ల కోసం అనేక స్కీముల పేరుతో పాట్లు పడుతూ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలపై పెంచిన భారాలను తగ్గించాలని లేనియెడల రానున్న కాలంలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మీగడ లింగరాజు, గోళ్ళ అచ్చాలు, కోటయ్య, లోడుగు శ్రీను, గొల్ల అప్పారావు, దొంతగాని జగ్గయ్య పాల్గొన్నారు.

## రజకుల అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి పువ్వాడ అజయ్ ను మూడోసారి గెలిపించాలి

### బీఆర్ఎస్ బిసి సెల్ నాయకులు జక్కుల వెంకటరమణ

**ఖమ్మం, సెప్టెంబర్ 05(మనం న్యూస్):** ఖమ్మం నియోజకవర్గం లో రజకుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రజకులు అండగా నిలిచి భారీ మెజారిటీ తో గెలిపించాలాని బీఆర్ఎస్ బీసీ సెల్ నాయకులు జక్కుల వెంకటరమణ కోరారు. గతంలో ఏ ప్రభుత్వాలు రజకులకు చేసింది శూన్యం అని, ముఖ్యమంత్రి కేసిఆర్ సారథ్యంలో రజకుల లాండ్రి షాపులకు 250 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అయన అన్నారు. రజకులకు అన్ని జిల్లాల్లో మోడ్రన్ ధోబీ ఘాట్ ల నిర్మాణం కోసం ఒక్కో జిల్లాకి 2 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసి, ఆ దోబీఘాట్ లకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఖమ్మం లో రజక కులవృత్తి అభివృద్ధి చేసుకోవడానికి ఒక లక్ష ప్రభుత్వం సహాయం గ్రాంటు మొదటి విడతలో 89 మంది కి అందించిన ఘనత రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ దని అన్నారు. ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ మీద మడెలయ్య స్వామీ గుడి నిర్మాణానికి మంత్రి కృషి చేశారని వారన్నారు. ఖమ్మం లో సీక్వెల్ రిసారట్స్ సమీపంలో అత్యంత ఖరీదైనా భూమీ 1200 గజాల ప్రభుత్వ స్థలం ధోబీ ఘాట్ కు కేటాయించారని అన్నారు. చెర్వు బజార్ 41 వ డివిజన్ లో అసంపూర్తి గా ఉన్న రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10 లక్షలు మంజూరు చేశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రజకులందరు మంత్రివర్యులు పువ్వాడ కు అండగా నిలిచి అధిక మెజారిటి తో గెలిపించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.



## హార్వెస్ట్‌లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

**ఖమ్మం, సెప్టెంబర్ 5(మనం న్యూస్) :** మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు హార్వెస్ట్ విద్యాసంస్థల్లో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రైమరీ పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులతో స్వయంపాలన నిర్వహించారు. చిన్నారులు నిజమైన ఉపాధ్యాయుల వలె వస్త్రాలంకరణతో ఎంతో చూడముచ్చటగా పాఠశాల, ఆవరణ కొత్తదనాన్ని సంతరించుకుంది. విద్యార్థులు ఎల్‌కెజి నుండి 5వ తరగతి వరకు యాక్టింగ్ టీచర్‌గాను, పిఇటిగానూ, కరెస్పాండెంట్‌గానూ, ప్రిన్సిపాల్ గానూ వివిధ పాత్రలలో తమ ప్రతిభను చాటారు. తమతోటి విద్యార్థులే ఉపాధ్యాయులుగా చూడడం చిన్నారులను ఆనందానికి గురి చేసింది. ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా జరిగిన వేడుకల్లో హార్వెస్ట్ విద్యాసంస్థల కరెస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి చిన్నారులను అభినందించారు. కార్యక్రమంలో హార్వెస్ట్ ప్రైమరీ హెచ్ఎం అరుణ దీప్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలు...కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, సెప్టెంబర్,05(మనం ప్రతినిధి):** ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు.మంగళవారం ఐడిఓసి లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో సెప్టెంబర్ 5 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురుపూజోత్సవాన్ని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్రరావు మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ లతో కలిసి కలెక్టర్ ఘనంగా నిర్వహించారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల పట్ల అపారమైన గౌరవం ఎల్లప్పుడికి ఉంటుందన్నారు తాను ఒక ఉపాధ్యాయుడు నేనని ఉద్యోగ ప్రాతిపదికగానే ఉపాధ్యాయ వృత్తి లోకి వస్తామని ఆ వృత్తిలో రాణించగలిగినప్పుడే చరితార్థులమౌతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ బానోతు శంకర్ నాయక్ మాట్లాడారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను అతిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి విద్యాశాఖ అధికారి రామారావు శ్రీరాములు బుచ్చయ్య సుధాకర్ ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వీప్ కార్యకలాపాలను విస్తృతంగా చేపట్టాలిః కలెక్టర్ శశాంక

స్వీప్ కార్యకలాపాలను విస్తృతం గా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఓటరు నమోదుకు స్వీప్ నోడల్ అధికారి తో కలిసి స్వీప్ ద్వారా చేపట్టే కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఓటరు నమోదు కార్యక్రమం ఈ నెల 19వ తేదీ వరకు తుది గడువుగా పేర్కొంటూ స్వీప్ కార్యకలాపాలను మరింతగా విస్తృత పరచాలన్నారు.ప్రతి కళాశాలలో ఒకరోజు కార్యక్రమం చేపట్టాలని, నర్సింగ్ కళాశాల, ఐ.టి.ఐ.కళాశాలల్లో కూడా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.18సంవత్సరాల విద్యార్థులు సుమారు 500 పైగా ఉండాలని వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రతి ఒక్క విద్యార్థికి సమాచారం అందజేయాలన్నారు.జిల్లాలో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో 150 పాఠశాలలు ఉంటాయని, ప్రతి హై స్కూల్ ల్లో చునావ్ పాఠశాల కార్యక్రమం చేపట్టాలన్నారు.ఓటర్ల చైతన్య క్లబ్ ల కొరకు వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని నియోజకవర్గ స్థాయిలో తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, మండల ప్రత్యేక అధికారులు సంయుక్తంగా కార్యక్రమం చేపట్టి ఆన్ లైన్ ద్వారాదరఖాస్తు చేసేవిధానం ఓటర్లకు స్క్రీన్ పై డిస్ ప్లే చేయాలనిచెబుతూ ఓటరు నమోదుకు కృషిచేయాలన్నారు. ప్రతి ఓటరు తన స్వంత గ్రామం పేరుతో ఆన్ లైన్ చేయించాలని సంబంధిత పోలింగ్ బూత్ కు పంపించాలన్నారు.ప్రముఖ క్రీడాకారులైన వెంకట నారాయణ, సిక్కి రెడ్డి, యస్వంత్ లను బ్రాండ్ అంబాసిడర్ లుగా గుర్తింపు ఇస్తూ ఓటరు నమోదు ప్రచార కార్యక్రమాల్లో భాగస్వామ్యులుగా చేయాలన్నారు. తెలంగాణ సంస్క ృతి సారధులతో ఆట పాటలతో , వీధినాటికల కళాకారులతో బస్టాండ్, రైల్వే స్టేషన్, కోర్ట్ సెంటర్, మూడు కోట్ల సెంటర్ లలో ఓటరు నమోదు ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలన్నారు.జిల్లాలో గ్రామైక్య, మండల సమాఖ్య, జిల్లా సమైక్య సంఘ మహిళలకు, మెప్మా సిబ్బంది తో సమావేశాలను భారీగా నిర్వహించాలన్నారు. పోలీస్ శాఖ సహకారంతో సుమారు 150 వాహనాలతో హెల్మెట్ ధరించి ఫ్ల కార్డ్స్, బ్యానర్ లతో ర్యాలీ నిర్వహించాలన్నారు.ఓటు నమోదు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో తప్పనిసరిగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఓటరు గుర్తింపు కార్డ్ లను పంపిణీ జరుగుతున్నదన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీఓ అలివేలు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, తహసీల్దార్ ఇమ్మనియెల్, తదితరులు పాల్గొన్నారు.

## యాకయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**తొర్రూరు సెప్టెంబర్ 5 (మనం న్యూస్):**డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల(ఆడి బడి) ఉపాధ్యాయుడు గుంటుక యాకయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార మహోత్సవంలో తొర్రూరు ఉపాధ్యాయుడు గుంటుక యాకయ్య జిల్లా కలెక్టర్ శశాంక, మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, డీఈవో రామారావుల సమక్షంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. ఆయన ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ లోని తూర్పు గోదావరి జిల్లా తుని మండలం ఎన్వీ నగర్ ప్రాథమిక పాఠశాలలో, తొర్రూరు మండలం నాంచారి మడూరు జయంతి కాలనీ పాఠశాల, ఈదులకుంట పాఠశాలలో పని చేశారు. తొర్రూరు ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘకాలంగా ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో పనిచేసే క్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. తుని మండలంలో ఉత్తమ జీ ఆర్ పీ గా గుర్తింపునొందారు. తొర్రూరు లో ఇన్ ఫిక్స్ సంస్థ యాకయ్యను ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించి పురస్కారాన్ని అందించింది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జన్మభూమి కార్యక్రమంలో ఆయన ఉత్తమ ఉపాధ్యాయునిగా గౌరవం పొందారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, విద్యార్థుల సంఖ్య పెంచడంతోపాటు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తానని యాకయ్య తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న కాసాని మురళి



**తొర్రూర్, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** మంగళవారం నాడు స్థానిక మున్సిపల్ కేంద్రం కంటే పాలెం గ్రామానికి చెందిన కాసారీ మురళికి ఈరోజు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు ను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, జిల్లా కలెక్టర్ డి ఓ చేతుల మీదుగా వరంగల్ జిల్లా ఉరుసుగుట్టలో ఆకుతోట కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో అవార్డును అందుకున్నారు, కాసాని మురళి నర్సంపేట లో సెయింట్ మేరీ స్కూల్లో గత కొద్ది సంవత్సరాల నుంచి విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు, వారి సబ్జెక్టులో 100% మార్కులు రావడం విశేషం. మ్యాథమెటిక్స్‌లో ఎలాంటి సమస్యలైనా సులువుగా వాటికి పరిష్కారం మార్గం పెట్టడంలో అనుభవం కలిగిన వ్యక్తి. విద్యార్థులకు చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డు అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాసాని మురళి మాట్లాడుతూ తనకీ అవార్డు రావడం ఎంతో సంతోషకరంగా ఉందని దానికి సహకరించిన కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానానికి మార్గదర్శులు ఉపాధ్యాయులు



**గార్ల సెప్టెంబర్ 05(మనం న్యూస్):** అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని నేర్పించే మార్గదర్శకులు ఉపాధ్యాయులు అని గార్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ అన్నారు. గార్ల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఉపాధ్యాయ దినోత్సవాన్ని' పురస్కరించుకొని డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ మంగళవారంనాడు ప్రభుత్వ అధ్యాపకులను శాలువాతో ఘనంగా సన్మానించారు.మాజీ ఉప రాష్ట్రపతి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ 'అజ్ఞానమనే చీకటిలో ఉన్నవారికి... విజ్ఞానమనే మార్గం చూపి వారి జీవితాల్లో వెలుగులు నింపే వారే ఉపాధ్యాయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ శీలంసెట్టి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పద్మావతి , సంపత్, భాస్కర్, రమేష్, శీను నాయక్, కవిత, సరోజినీ, ఫాయాజ్, ఎట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యకు దరఖాస్తు చేసుకోవాలి

మహబూబాబాద్ జిల్లాలో తొలిసారిగా ప్రభుత్వం నూతనంగా ఇంజనీరింగ్ కళాశాల 2023-24 విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు ప్రారంభిస్తున్నందున దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు.మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లాలో నూతనంగా ఇంజనీరింగ్ కళాశాల మంజూరు అయినందున ఏర్పాట్లు, అడ్మిషన్లు, నిర్వహణ తీరును సమీక్షించేందుకు సంబంధిత ఇంజనీరింగ్ అధ్యాపకులుతో కలెక్టర్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...2023-24 విద్యా సంవత్సరం నకు గాను ఇంజనీరింగ్ విద్య అభ్యసించే వారు ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఎంసెట్ ప్రవేశ పరీక్ష పాసై ఉండాలన్నారు.కళాశాలలో ప్రవేశం కొరకు ముందుగా ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 600 రూ.లు, ఇతరులు 1200 రూలు చెల్లించాలని తెలిపారు.సెక్రటరీ, టి.ఎస్.సిహెచ్ ఇ ఎంసెట్ అడ్మిషన్ లు 2019 పేరుతో డిమాండ్ డ్రాఫ్టు తీసి జెఎన్టియు కాలేజ్ ఇంజనీరింగ్ మహబూబాబాద్ లోని పాత కలెక్టరేట్ ఇందిరానగర్ కు గాని, హైదరాబాద్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ మసబ్ ట్యాంక్ కు గాని ,ఖమ్మంలోని జెఎన్టియు ఇంజనీరింగ్ కు గాని ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.దరఖాస్తు తో పాటు ఎంసెట్ ర్యాంక్ కార్డు,ఎంసెట్ హాల్ టికెట్,ఆధార్ కార్డు,ఎస్ ఎస్ సి మెమో,ఇంటర్ మెమో, ఫిఫ్త్ టు ఇంటర్ స్టడీ సర్టిఫికెట్,కుల ధ్రువీకరణ పత్రముఆదాయ ధ్రువీకరణ పత్రము,లోకల్ ఏరియా ధ్రువీకరణ పత్రము జతపరిచి సమర్పించవలసి ఉంటుందన్నారు.

## వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వర్షాలతో వాగులు పొంగిపొర్లిపోతున్నాయని, రోడ్లపై ప్రవహిస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శశాంక మంగళవారంనాడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.అధికారుల సలహాలు సూచనలు తూ. చ.తప్పక పాటించాలని ప్రజలు సహకరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఉధృతంగా రోడ్లపై ప్రవహిస్తున్న వరద నీటిని దాట రాదన్నారు. గ్రామ ప్రజలు వరదలను దృష్టిలో ఉంచుకొని అధికారులకు సహకరించాలన్నారు.శిధిల భవనాలలో తడిసిన ఇళ్లల్లో, వర్షాలకు మట్టి గోడ ఇండ్లలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.వ్యవసాయదారులు, పొలం పనులకు వెళ్లేవారు పశువులను కాచేవారు మత్స్యకారులు వాగులు వంకల వద్దకు వెళ్ళరాదన్నారు.తడిసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్ , పోల్స్ వద్దకు వెళ్లరాదని, వాటి దూరంగా ఉండాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 79950 74803 కు కాల్ చేయాలన్నారు.24 గంటలు జిల్లా యంత్రాంగం అందుబాటులో ఉంటుందన్నారు.

## విద్యార్థులకు కుర్చీలను బహుకరణ

### టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు చిక్కాల సతీష్



**పెద్దవంగర, సెప్టెంబర్ 5(మనం న్యూస్):** ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు కుర్చీలను టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు చిక్కాల సతీష్ బహుకరించారు, మంగళవారం రోజున మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అయిన రామచంద్రు తండ ప్రధానోపాధ్యాయులు టిపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు చిక్కాల సతీష్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తన స్వంత ఖర్చులతో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పెద్దవంగర పాఠశాలకు సుమారు 7000 రూపాయల విలువ గల 12 కుర్చీలను అందించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా నాయకులు సోమారపు ఐలయ్య, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ గంగరపు స్రవంతి మాట్లాడుతూ చిక్కాల సతీష్ సేవ గుణాన్ని కొనియాడారు. పాఠశాలలో ఫర్నిచర్ కొరత ఉందని చెప్పిన వెంటనే స్వంతంగా కుర్చీలు అందజేసినందుకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం శేఖర్, కోట వెంకటేశ్వర్లు ,కేజీబీవీ ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ కార్యాలయ వేడుకకు హాజరైన వారికి ధన్యవాదాలు

### మండల అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్



**గూడూరు, సెప్టెంబర్ 5(మనం న్యూస్) :** గూడూరు మండల కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ విలేకరుల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభ వేడుకకు ముఖ్య అతిథులుగా వచ్చిన రాష్ట్ర, జిల్లా నాయకులకు అయా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, జిల్లా మండల స్థాయి మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఓబిసి సెల్, ఎస్టి సెల్, ఎస్సి సెల్, మైనారిటీ సెల్, ఎన్ఎస్‌యుఐ, సేవాదళ్, రాహూల్ యూత్ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యకర్తలకు కొత్త ఉత్తేజాన్ని కలిగించే విధంగా పాల్గొనందుకు మరోకసారి వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చంటి స్వామి, గూడూరు వార్డు సభ్యుడు యాదగిరి సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రిన్సిపాల్ గా రాపోలు ప్రభాకర్



**తొర్రూర్ సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈరోజు రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ బహుమతుల ప్రధాన ఉత్సవంలో ,ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డును దేవరుప్పల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ కు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మరియు హోంశాఖ మంత్రి మహముదు అలీ ఇంటర్ విద్యా కమిషనర్ నవీన్ మెంటల్ నుండి రాష్ట్రస్థాయి బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డును అందజేశారు.



## పేద ప్రజలకు అండ బీఆర్ఎస్

**మరిపెడ, సెప్టెంబర్ 5(మనం న్యూస్):** అన్ని వర్గాల పేద ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉందని ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు అన్నారు. డోర్నకల్ శాసనసభ్యులు డి.ఎస్ రెడ్యా నాయక్ సహకారంతో మంజూరైన ఎస్సి రుణాల లబ్ధిదారులకు మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపి గుగులోతు అరుణ రాంబాబు ఎంపీడీవో కేలోతు ధన్సింగ్ తో కలిసి మరిపెడ మండలం తానంచర్ల గ్రామానికి చెందిన కొమ్ము జనార్దన్, సీత వెంకన్నకు మంజూరైన రూ.35000ల చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శేషయనం బిఆర్ఎస్ నాయకులు లక్పతి,ముఖేష్,నారాయణ,చిరంజీవి, పాల్గొన్నారు.

# విత్తన కంపెనీ నుంచి రైతులకు నష్టపరిహారం

### – 56 మంది రైతులకు న్యాయం



**తొర్రూరు, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** నకిలీ ఆడ మగ వరి విత్తనాలు అంటగట్టిన కంపెనీ నుంచి వినియోగదారుల సమాచార కేంద్రం చొరవతో రైతులకు నష్టపరిహారం దక్కింది.వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా కన్వీనర్ వింజమూరి సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో బాధిత రైతులకు కంపెనీ ప్రతినిధి రాజు నుంచి పరిహారం అందజేశారు. నర్సింహులపేట మండలం పిచ్చిరాం తండా కు చెందిన భూక్య శంకర్, భూక్య రాజులు బేర్ కంపెనీ ప్రతినిధుల మాటలు నమ్మి రబీ సీజన్ లో ఆడ, మగ వరి విత్తనాలు కొనుగోలు చేసారు. ఆ సమయంలో కంపెనీ ప్రతినిధులు ఎకరానికి 12 నుంచి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని నమ్మించారు. ఐదున్నర ఎకరాల్లో నాటు వేశారు. సాగు కోసం ఎకరానా రూ. 35 వేల నుంచి రూ. 40 వేల వరకు పెట్టుబడి పెట్టారు. కంపెనీ ప్రతినిధులు చెప్పిన దానికి విరుద్ధంగా ఎకరానా 3 నుంచి 4 క్వింటాలు మాత్రమే దిగుబడి వచ్చింది. 5 ఎకరాలకు సుమారు 70 క్వింటాలు రావలసిన దిగుబడి కేవలం 20 క్వింటాలు మాత్రమే రావడంతో మోసపోయిన బాధిత రైతులు వినియోగదారుల సమాచార కేంద్రం ఇన్చార్జి సుధాకర్ ను ఆశ్రయించారు.నాసిరకం విత్తనాలు అంటగట్టిన కంపెనీకి సుధాకర్ నోటీసు పంపించాడు. దీంతో స్పందించిన కంపెనీ ప్రతినిధులు ఎకరాన రూ. 40 వేలు ఇచ్చేందుకు అంగీకరించారు.నరసింహుల పేట మండలంలో మొత్తం 56 మంది రైతులకు బేర్ కంపెనీ నుంచి పరిహారం అందిందని సుధాకర్ తెలిపారు.దాంతోపాటు మరో కేసులో భవ్యశ్రీ చిట్ ఫండ్ నుంచి నెల్లికుదురు మండలానికి చెందిన మోహన్ రావుకు చిట్ ఫండ్ కంపెనీ నుంచి రూ. 13.50 లక్షల పరిహారం అందింది.

# గౌరీ లంకేష్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

### యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య



**తొర్రూరు, సెప్టెంబర్ 5(మనం న్యూస్):** తన జీవితమంతా ప్రజా సమస్యల పరిష్కారం కోసమే అక్షరం అనే ఆయుధంతో పోరాడిన వీర వనిత జర్నలిస్ట్ గౌరీ లంకేష్ అని, గౌరీ లంకేష్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క జర్నలిస్టు కృషి చేయాలని యునైటెడ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య పిలుపునిచ్చారు. మంగళవారం అత్యంత ఉన్నత స్థాయి జర్నలిస్ట్ గౌరీ లంకేష్ 6వ వర్ధంతి సందర్భంగా స్థానిక డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద గౌరీ లంకేశ్ చిత్రపటానికి తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మితవాద హిందూ తీవ్రవాదానికి వ్యతిరేకంగా కథనాలు రాసినందుకు, మహిళల హక్కుల కోసం ప్రచారం చేసినందుకు మరియు కుల కుల ఆధారిత వివక్షను వ్యతిరేకిరించినందుకు కక్షగట్టిన ముష్కరులు ఆమెను బలి తీసుకున్నారని అన్నారు. నేటి యువ జర్నలిస్టులు గౌరీ లంకేష్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు అంకం సురేష్, చేను రామకృష్ణ, వేర్పుల మహేష్, ఎండీ అమీర్, వెల్తూరి పూర్ణచందర్, దుర్శోజు వీరాంజనేయులు, రెడ్డబోయిన దిలీప్, రాయిశెట్టి ఉపేందర్, బాణాల బిక్షపతి, బూరుగు శ్రీకాంత్, పున్నం సారయ్య, వేర్పుల మహేందర్, మహంకాళి శ్రీనివాస్, గంగారపు మధు, పి శేఖర్, కే రమేష్, కిషన్ చారి, తదితరులు పాల్గొన్నారు.



## యాదవుల ఆర్థికాభివృద్ధికి గొర్రెల పథకం

**మరిపెడ, సెప్టెంబరు 5(మనం న్యూస్):** యాదవుల ఆర్థిక అభివృద్ధి కోసమే గొర్రెల పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని డోర్నకల్ శాసన సభ్యులు డి.ఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మంగళవారం చిన్న గూడూరు మండలంలోని విస్సంపల్లి గ్రామంలో తమ స్వగృహం నందు మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబుతో కలిసి మరిపెడ మండలం బాలిని ధర్మారం గ్రామానికి చెందిన 24 మంది యాదవులకు గొర్రెలను మంజూరు చేస్తూ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు కేసీఆర్ అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. దళిత బంధు,రైతు బీమా, రైతు బంధు, సాగునీరు, ఉచిత కరెంటు, పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆరోగ్య లక్ష్మి, గృహలక్ష్మితో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి ప్రతి ఇంటికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. కేసీఆర్ను, తనని మళ్లీ ప్రజలు గొప్పగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుగులోతు లక్ పతి,సూరయ్య,యాదగిరి బాలి ధర్మారం గ్రామానికి చెందిన యాదవులు తదితరులు పాల్గొన్నారు.



## గాలివారిగూడెం లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**మరిపెడ, సెప్టెంబరు 5(మనం న్యూస్):** మరిపెడ మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల గాలివారిగూడెం లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భర్తపురం మురళీధర్ గారు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి అత్యున్నత మైనటువంటి రాష్ట్రపతి వరకు ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అందరు ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ వెంకన్న,గుగులోత్ బాలు,లింగాల మహేష్ గౌడ్,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**తొర్రూరు, సెప్టెంబర్ 5 (మనం న్యూస్ ):** దేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్లో వాసవి దేవస్థానం కమిటీ అధ్యక్షులు చల్వాది సత్యనారాయణ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిస్తున్న 30 మందికి పైగా ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితాలలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలతో పాటుగా క్రమశిక్షణను అలవర్చుకొని తమ జీవితాల్లో ఉన్నత స్థాయికి చేరుకొని చదువుకున్న పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదం డ్రులకు తమ గ్రామాలకు మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఉపాధ్యా యులు మార్గ నిర్దేశకులని విద్యను బోధించే గురువు దైవంతో సమానంగా భావిస్తూ మంచి బుద్ధులు నేర్చుకొని సాధించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వి రావు మాట్లాడుతూ సమాజ సేవలో పాల్గొంటూ తమ బాధ్యతలను గుర్తించి సన్మానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ధన్యవాదములు తెలుపుతున్నామని




అన్నారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, తెలంగాణ సామాజిక రచయితల సంఘం అధ్యక్షులు ఇమ్మడి రాంబాబు, గోశాల అధ్యక్షులు పెరుమాళ్ల చక్రపాణి, ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్ రావు, దాసరి చంద్రమౌళి, ఎం రవి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సి హెచ్ స్వామి, స్టాఫ్ సెక్రటరీ సోమయ్య,వినోద్ రెడి, కే రాణి మరియు స్టాఫ్ బృందం పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజ పురోగతిలో గురువుల పాత్ర కీలకం

**తొర్రూరు, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** సమాజ పురోగతిలో గురువుల పాత్ర కీలకమని మైనార్టీ గురుకులాల ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ తనుగుల అన్నారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ పి. వనజ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ప్రస్తుతం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువుల పాత్ర పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ....తల్లిదండ్రులు జన్మనిస్తే.. భవిష్యత్తును ఇచ్చేది గురువేనని తెలిపారు.విద్య ద్వారానే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని, తద్వారా బంగారు తెలంగాణ సాధించవచ్చనే గొప్ప లక్ష్యంతో సీఎం కేసీఆర్ తెలంగాణలో విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక గురుకులాలు పెట్టి, నాణ్యమైన విద్యను



అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు ఉత్తమ ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ శ్రీవిద్య ఆలూరి, మాజీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఉపాధ్యాయులు రేణుక, రజిని, జ్యోతి, జీనత్, మాధవి, సునీత, రూప, కరుణ, మేరీ, సౌమ్య, రుబీనా, ఫాతిమా, ఉమా, స్వప్న, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

# ఓం ఆదిత్య గాయత్రి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**ఏన్కూరు, సెప్టెంబర్ 5(మనం న్యూస్):** మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామంలో ఓం ఆదిత్య గాయత్రి పాఠశాలలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠాలు బోధించిన విద్యార్థులు వారి యొక్క అనుభూతులను తోటి



విద్యార్థులతో పంచుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ ను శాలువా కప్పి సన్మానించారు. ప్రిన్సిపాల్ దాసరి రమేష్ మాట్లాడుతూ.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888లో సెప్టెంబర్ 5న తమిళనాడులో జన్మించారని, ఆయన భారతదేశానికి రెండవ రాష్ట్రపతి, మొదటి ఉపరాష్ట్రపతిగా పనిచేశారని తెలియజేశారు. ఆయనకు 1954లో దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డు పొందాలని, అదేవిధంగా 27 సార్లు శాంతి, సాహిత్యం విభాగాల్లో నోబెల్ బహుమతికి నామినేట్ అయ్యారని తెలిపారు. 1962 నుండి సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. 1975 ఏప్రిల్ 17న మరణించారని వివరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని శ్రద్ధగా చదువుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# అన్నారం గ్రామంలో పోషకాహర మాసోత్సవాలు

**మణుగూరు, సెప్టెంబర్ 5 (మనం న్యూస్)ః** మణుగూరు మండలం అన్నారం గ్రామం పరిధిలో సిడిపిఓ పి.జయలక్ష్మి, సూపర్ వైజర్ జి.సుశీల, పోషణ అభియాన్ కే నాగేశ్వ రావు, అంగన్వాడి టిచర్ , సీహెచ్. కళావతి, బి. శ్రావణి ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్స వాలు జరిగాయి. గర్భిణీలు బాలింతలు, హాజరయ్యారు. పిల్లలను ఆరోగ్య వంతంగా పెంచాలని ఆకుకూరలు, పప్పు, పసుపు రంగులో ఉన్న పండ్లను, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను తినిపించాలని సూచించారు. పిల్లలకు పోషకార లోపం లేకుండా చుసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.



# హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక లో స్టేట్ రెండవ ర్యాంకు సాధించిన భానురేఖ

**కురవి, సెప్టెంబర్ 05 (మనం న్యూస్)ః** తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట, రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్, అదిలాబాద్ స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థుల నియామకం కోసం నిర్వహించిన ఈవెంట్లో మహబూబాబాద్ జిల్లాకు చెందిన తేజావత్ భానురేఖ స్టేట్ రెండవ ర్యాంకు సాధించిందని కోచ్ కర్ణం సింధు వర్మ తెలిపారు. మహబూబాబాద్ మండలంలోని మాధవపురం శివారు ఇస్లావత్ తండ (జిపి) పరిధిలోని తేజావత్ తండాకు నివాసి కురవి నాగార్జున విద్యాలయంలో నాలుగో తరగతి విద్యనభ్యసిస్తుంది. జులైలో నిర్వహించిన మహబూబాబాద్ జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికల్లో



ప్రతిభ కనబరిచి జిల్లా ప్రథమ స్థానం కైవసం చేసుకుని, రాష్ట్రస్థాయి సెలక్షన్ కు పంపించారు. ఈ మేరకు ఆగస్టు మొదటి వారంలో హకీంపేటలో జరిగిన జరిగిన స్పోర్ట్స్ స్కూల్ నియామకాల్లో స్టేట్ రెండోవ ర్యాంకు సాధించి హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ కి ఎంపికైంది. దీంతో కురవి నాగార్జున విద్యాలయం కరస్పాండెంట్ భూక్య రవి నాయక్, ప్రధానోపాధ్యాయురాలు బి. కవిత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తండావాసులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు

# సీతారాంపురం హైస్కూల్లో గురుపూజోత్సవం

**మరిపెడ, సెప్టెంబరు 5(మనం న్యూస్)**: సీతారాంపురం ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 5 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురుపూజోత్సవము ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో



ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాధాకృష్ణన్ సేవలను కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులని చెప్పారు. గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వర అని త్రిమూర్తులతో సమానంగా గురువును పూజిస్తారని చెప్పారు. అలాంటి గురువులను విద్యార్థినీ విద్యార్థులు శాలువాలు, బహుమతులతో ఘనంగా సత్కరించడం ఆదర్శనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ శ్రీశైలం, ఉపాధ్యాయులు విజయలక్ష్మి ,వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, ఇందిర, ఫిరోజ్ ఖాన్, శౌరి, నగేష్, నిర్మల, మేరీ శీల, ప్రసాదరావు, హరి, శంకర్, ప్రేమ్ సాగర్ మధుకర్, రాజకుమారి, వెంకన్న, సఫియా బేగం, ఉమాదేవి, సురేష్, శారద, హరినాథ్ బాబు, భద్ర, వెన్నెల, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు 18 వేలు వేతనం చెల్లించాలి

## ఆళ్లపల్లి పీ హెచ్ సి ముందు సిఐటియు ధర్నా

**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 5 (మనం న్యూస్)ః** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆళ్లపల్లి పీహెచ్ సి వైద్యాధికారి అర్వపల్లి రేవంత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆళ్లపల్లి సిఐటియు మండల కన్వీనర్ సాడియం



సుగుణ అధ్యక్షతన జరిగిన సభలో అబ్దుల్ నబీ, ఈసం వెంకటమ్మ లు పాల్గొని మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 11న చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆశ వర్కర్లందరూ కదలి రావాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా ఆశ వర్కర్లు పని చేస్తుంటే వారికి కనీస వేతనం ఇవ్వకుండా అనేక పనులు చేయిస్తున్నారని కరోనాకాలంలో వారు చేసిన సేవలు మరువలేనివని కష్టకాలంలో ముందుండి నడిచిన వారికి రావలసిన బకాయిలు ఇవ్వలేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి సేవలను గుర్తించి వారికి రావాల్సిన బకాయిలను వారికి 18వేలు వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ, దేవ కుమారి, సుందరమ్మ, అనసూర్య, కావేరి, లక్ష్మీకాంత, సత్యవతి, అనసూర్య, తిరుపతి, రాధా, రమ, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ ఆదాలత్ సద్వినియోగం చేసుకోవాలి ః ఎస్ఐ రతీష్

**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 5 (మనం న్యూస్)ః** సెప్టెంబర్ 1 నుండి 9 వరకు కొత్తగూడెం కోర్టు నందు లోక్ అదాలత్ ఉన్నందున మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ రకాల కేసులకు సంబంధించి రాజీ చేసుకోవచ్చునని ఎస్ఐ రతీష్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో అతి తక్కువగా ఫైన్ 500 నుండి 1000 వరకు ఉంటుందని ఎవరైతే కేసులో ఉన్నారో కోర్టుకు వచ్చి ఫైన్ కట్టుకొని కేసు కొట్టి వేయించుకోవాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న అన్ని రకాల రాజీ




పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ వాహన ప్రమాదం కేసులు, సివిల్ కేసులు, ఈ లోక అదాలత్ ద్వారా కేసులు కొట్టివేయడం జరుగుతుందని కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.